ప్రజాశక్తి

గురువారం 13 నవంబర్ 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు

రేషన్ దుకాణాలపై టిడిపి కన్ను

- పాత డీలర్ల తొలగింపునకు అధికారులపై వత్తిడి
- మాఫియాపై పట్టు కోసం యత్నాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

రేషన్ దుకాణాలను నిర్వహిస్తున్న డీలర్లను మార్చేందుకు టిడిపి నాయకులు ప్రయత్నిస్తున్నారు. మొత్తం రేషన్ వ్యాపారంపై వారి దృష్టి కేంద్రీకరించారు. రేషన్ అక్రమ వ్యాపారంలో తమకు అవకాశం ఇవ్వాలని, ప్రభుత్వం మారినా ఏడాదిన్నరగా వైసిపికి చెందిన వారే వ్యాపారం చేసుకుంటున్నారని టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేలపై వత్తిడి తెస్తున్నారు. దీంతో టిడిపికి చెందిన వారిని డీలర్లుగా ఎంపిక చేయడానికి ఎమ్మెల్యేలు పావులు కదుపుతున్నారు. పల్నాడు జిల్లాలో ఏడాది క్రితమే డీలర్లను చాలా వరకు తొలగించి వారి స్థానంలో ఎమ్మెల్యేలు చెప్పిన వారిని డీలర్లుగా నియమించారు. అధికారికంగా ఎటువంటి నోటిఫికేషన్లు ఇవ్వకుండానే ఈమార్పు జరిగింది. ఇదే రీతిలో గుంటూరు జిల్లాలో కూడా మార్పు చేయాలని అధికార పార్టీ కార్యకర్తలు, నాయకులు వత్తిడి తెస్తున్నారు. దీంతో ప్రస్తుతం ఉన్న డీలర్లను తమ వైపునకు తిప్పుకోవడం, లేదా వారిని మార్పు చేయడం ఎలాగని పలువురు ఎమ్మెల్యేలు అధికారులతో చర్చలు జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో వైసిపి నాయకులు రేషన్ అక్రమ వ్యాపారం చేస్తున్నారని ఎమ్మెల్యే గల్లా మాధవి ప్రకటించడం చర్చనీయాంశమైంది. దీనిపై వైసిపి నాయకులు ఇప్పటి వరకు నోరుమెదపడం లేదు.

జిల్లాలో గత ప్రభుత్వంలో రేషన్ సరఫరాలో అక్రమాలు జరిగాయని, పేదలకివాల్సిన బియ్యం పలు రాష్ట్రాలకు అక్రమంగా ఎగుమతి అవుతున్నాయని చెబుతూ ఎమ్‌డియు వాహనాలను రద్దు చేసినా మెరుగైన ఫలితాలు రావడం లేదు. రేషన్ బియ్యం బదులు కార్డుదారులకు గతంలో మాదిరిగానే ప్రజలకు బియ్యంకు బదులు సొమ్ములు ఇస్తున్నారు. డీలర్లు కూడా రేషన్ మాఫియాకు సహకరిస్తున్నా పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహశీల్దార్లు, విఆర్‌వోలు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారు. ప్రజల నుంచి ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందితే ఉన్నతాధికారుల ఆదేశా మేరకు అడపాదడపా దాడులు చేస్తున్నారు. డీలర్ల వద్ద నుంచి రేషన్ బియ్యం అక్రమ రవాణాపై అధికారులు చూసి చూడకుండా వదిలివేస్తున్నారు. పౌరసరఫరాల శాఖ అధికారులు ఒక్కో డీలరు నుంచి నెలవారీ మామూళ్లు తీసుకుని అక్రమ వ్యాపారాన్ని ప్రోత్సహిస్తున్నారని అధికార పార్టీ నాయకులు గుర్రుగా ఉన్నారు. కొంతమంది డీలర్లు పాత పద్ధతిలోనే బియ్యం బదులు వినియోగదారులకు కిలో రూ.10 నుంచి రూ.12 వరకు సొమ్ములు ఇస్తున్నారు. గుంటూరులో 15 రోజులు ఇవ్వాల్సిన రేషన్ పంపిణీని నాలుగు రోజుల్లోనే స్టాకు అయిపోయిందని కొందరు డీలర్లు బోర్డులు పెడుతున్నా అధికారులు కనీసం పరిశీలన చేయడంలేదు. పరిమితికి మించి పోర్టబులిటీ వినియోగంపైనా జిల్లా అధికారులు పట్టించుకోవడం లేదు.

గతంలో వాహనదారుల వద్ద బియ్యం కొనుగోలు చేసిన అక్రమార్కులు గత ఆరు నెలలుగా డీలర్ల వద్ద అక్రమంగా బియ్యం కొనుగోలు చేస్తున్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో అక్రమ వ్యాపారం చేసిన వారే ఇప్పుడూ కొనసాగుతున్నా తమ ప్రభుత్వం ఏమీ చేయలేకపోతుందని టిడిపి నాయకులు వాపోతున్నారు. అదేమంటే ప్రజా ప్రతినిధులకు నెలకు రూ.10 లక్షలు ఇస్తున్నామని మాఫియా ప్రతినిధులే ప్రచారం చేస్తున్నారు. వాహనాల స్థానంలో వచ్చిన డీలర్లు పాత పద్ధతి ప్రకారం వారు ఎంపిక చేసుకున్న వ్యక్తులకే బియ్యం అందిస్తున్నారు. ఈ అక్రమార్కులు డీలర్ల ద్వారానే రేషన్ బియ్యం తీసుకుని ఇతర రాష్ట్రాలకు పంపే ప్రక్రియను కొనసాగిస్తున్నారు. ప్రధానంగా డిప్యూటీ తహశీల్దార్లు ఎక్కువ మంది జిల్లాలో రేషన్ అక్రమాలను పట్టించుకోకుండా డీలర్ల వద్ద నుంచి మామూళ్లతో ఒప్పందాలు చేసుకుంటున్నారని తెలిసింది.

గుంటూరు

నరసరావుపేట

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వద్దు

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో వైసిపి భారీ ర్యాలీలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి, పల్నాడు జిల్లా

ప్రభుత్వ వైద్య కళాశాల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా గుంటూరులో, పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటతోపాటు రెండు జిల్లాల్లోని పలుచోట్ల వైసిపి బుధవారం భారీ ర్యాలీలు చేసింది. గుంటూరులో పట్టాభిపురం నుంచి ఆర్‌డిఓ కార్యాలయం వరకు ర్యాలీ చేసి ఆర్‌డిఓ కార్యాలయం సూపరింటెండెంట్‌కు వినతిపత్రం ఇచ్చారు. నరసరావుపేటలో వైసిపి నియోజకవర్గ కార్యాలయం వద్ద నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ చేసి కార్యాలయంలో ఏవోకు వినతిపత్రం అందజేశారు. గుంటూరులో మాజీ మంత్రి అంబటి రాంబాబు, నరసరావుపేటలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ జి.శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. వైసిపి ప్రభుత్వ హయాంలో 17 వైద్య కళాశాలలను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయగా వీటిల్లో ఐదింటి నిర్మాణం పూర్తయ్యిందని, మిగతావి నిర్మాణంలో ఉన్నాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పనులను నిలిపేసి ప్రైవేటు సంస్థలకు అప్పగించడానికి పూనుకున్నారని, కళాశాలలను ప్రైవేటు సంస్థలకు అప్పగించడాన్ని చాలా రాష్ట్రాలో ప్రజలు వ్యతిరేకించడంతో అక్కడి ప్రభుత్వాలు వెనక్కి తగ్గాయని తెలిపారు. ప్రైవేటికరణ పేరిట రూ.10 వేల కోట్ల దోపిడికి కూటమి ప్రభుత్వం కుట్రలు పన్నిందని ఆరోపించారు. వైద్య కళాశాలను 66 ఏళ్ల లీజుకిస్తు ఎకరానికి రూపాయి మాత్రమే చెల్లించేలా టెండర్లు పిలిచారని విమర్శించారు. చంద్రబాబు 16 ఏళ్ల పాలనలో ఒక్క మెడికల్ కళాశాలకు కూడా నిర్మించలేదన్నారు. మెడికల్ కళాశాల 2750 సీట్లు పేద విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయని, ప్రస్తుతం 6 వేల సీట్లు ఉండగా మరో 2 వేలు పెరుగుతాయని చెప్పారు. ప్రైవేటీకరణపై ప్రభుత్వం వెనక్కి తగ్గకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఇదిలా ఉండగా రాష్ట్రం అంతటా ర్యాలీలు జరిగినా ఎక్కడా అడ్డుకోలేదని, గుంటూరు పట్టాభిపురం సిఐ వెంకటేశ్వర్లు కావాలని బారికేడ్లు అడ్డుపెట్టారని అంబటి రాంబాబు విమర్శించారు. ఈ సందర్భంగా పోలీసులకు, వైసిపి నాయకులు మధ్య తోపులాట జరిగింది. తమను అరెస్టు చేసినా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదన్నారు. ర్యాలీల్లో వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మంజూరి పెంచాలని
చేనేత కార్మికుల భారీ ప్రదర్శన

అసోసియేషన్ ప్రతినిధులకు వినతి - చర్చలకు త్వరలోనే పిలుస్తామన్న ప్రతినిధులు

ప్రజాశక్తి - మంగళగిరి

చేనేత కార్మికులకు 40 శాతం మజూరి పెంచాలని డిమాండ్ చేస్తూ చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం భారీ ప్రదర్శన చేశారు. పాత మంగళగిరిలోని భద్రావతిసమేత భావనా ఋషి కళ్యాణ మండపం వద్ద నుండి మెయిన్ బజార్ మీదగా బంగారపు కొట్ల బజారులోని మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ హాలు వద్దవరకు ప్రదర్శన అనంతరం మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ నాయకులకు, మంగళగిరి చేనేత వస్త్ర ఉత్పత్తిదారులు విక్రయదారుల సంఘాల వారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ పి.బాలకృష్ణ, సభ్యులు జి.ధనుంజయరావు, పి.నాగేశ్వరరావు, ఆర్.పూర్ణచంద్రరావు, కె.కోటేశ్వరరావు మాట్లాడారు. అనేక సంవత్సరాలుగా చేనేత ▶ 2లో

రైల్వేస్టేషన్‌లో తనిఖీలు

రైల్వే స్టేషన్, బస్టాండ్‌లలో తనిఖీలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

ఢిల్లీ పేళ్ల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా భద్రతను మరింత కట్టుదిట్టంతోపాటు ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని నిర్ణయించినట్టు ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. బుధవారం అదనపు ఎస్పి ఎ.హనుమంతు ఆధ్వర్యంలో గుంటూరు రైల్వే స్టేషన్, ఆర్‌టిసి బస్టాండ్ తదితర చోట్ల తనిఖీలు చేశారు. ప్రేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలు, ఇతర ప్రమాదకర పదార్థాల గుర్తింపు నిర్వీర్యం చేసే పోలీస్ సిబ్బంది, ప్రత్యేక జాగిల బృందాలతో ఈ తనిఖీలు కొనసాగాయి. రైల్వేస్టేషన్ పరిసరాలు, దుకాణాలు, ప్రయాణికుల లగేజి, ఆటో స్టాండ్, బైక్ స్టాండ్ ప్రాంతాలను పరిశీలించారు. అనుమానిత వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని లేదా డయల్ 112 ద్వారా సమాచారం అందించాలని ప్రజలకు పోలీసులు విజ్ఞప్తి చేశారు.

జిందాల్ పవర్ ప్లాంట్‌ను సందర్శించిన పంజాబ్ బృందం -2లో

మాట్లాడుతున్న కెఎస్ లక్ష్మణరావు

జోహ్రాన్ మమ్దాని విజయం మార్పునకు నాంది

ప్రజాశక్తి-గుంటూరు

అమెరికా ఆర్థిక రాజధాని న్యూయార్క్‌లో డెమోక్రటిక్ సోషలిస్ట్‌గా విజయ బావుటా ఎగరేసి, ప్రపంచంలో మార్పునకు నాంది పలికి, ప్రత్యామ్నాయ మార్గాన్ని జోహ్రాన్ మమ్దాని చూపెట్టారని మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు అన్నారు. గుంటూరులోని జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన 'మమ్దాని విజయంపై విశ్లేషణ' కార్యక్రమానికి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. లక్ష్మణరావు మాట్లాడుతూ జోహ్రాన్ మమ్దాని విజయం ఆర్థిక అసమానతలపై, జీవన వ్యయ సంక్షోభంపై విజయంగా అభివర్ణించారు. అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్, మాజీ అధ్యక్షులు బరాక్ ఒబామా లాంటి వాళ్ళ విమర్శలను సైతం ఎదుర్కొని, లక్షమంది వాలంటీర్ల సహకారంతో సుస్పష్టమైన ఎన్నికల ప్రణాళికను ప్రజల ముందు ఉంచి భారీ విజయం సాధించారని చెప్పారు. ట్రంప్ పాలన పట్ల విసిగి వేసారిన న్యూయార్క్ ఓటర్లు జోహ్రాన్ మమ్దాని విజయం వైపు మొగ్గారన్నారు. ఆలిండియా ప్రోగ్రెసివ్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.హనుమంతరెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల నుండి నేర్చుకున్న ప్రగతిశీల భావాలు, ఆఫ్రికానా స్టడీస్ నేపథ్యం మమ్దాని విజయానికి పునాదులు వేశాయన్నారు. దాదాపు 11 లక్షల మంది న్యూయార్క్ ఓటర్లు కొద్దిమొత్తంలో విరాళాలు అందించి మమ్దాని విజయంలో పాలుపంచుకున్నారని తెలిపారు. సోషలిస్ట్ దృక్పథంతో వలస వాదానికి ▶ 2లో

జిందాల్ పవర్ ప్లాంట్‌ను సందర్శించిన పంజాబ్ బృందం

ప్రజాశక్తి-గుంటూరు

రోజు రోజుకీ విస్తరిస్తున్న నగరాల్లో చెత్త డంపింగ్ యార్డ్‌లు లేకుండా ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడంలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌లు దోహదపడతాయని పంజాబ్ ప్రభుత్వ స్పెషల్ సెక్రెటరి పర్మీందర్ పాల్‌సింగ్ అన్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ స్టడీ టూర్‌లో భాగంగా బుధవారం పంజాబ్ నుండి స్పెషల్ సెక్రెటరి పర్మీందర్ పాల్ సింగ్, పగ్వారా కార్పొరేషన్ కమిషనర్ అక్షిత గుప్తా, పిఎంఐడిసి సీనియర్ మేనేజర్ సిమర్జీత్ కౌర్ నాయుడుపేటలోని జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్‌ని పరిశీలించారు. తొలుత ప్లాంట్ సామర్ధ్యం, పనితీరు, అవసరమైన వ్యర్థాలు, ఏయే మున్సిపాల్టీల నుండి ఎంత చెత్త వస్తుంది, ఎంత విద్యుత్ ఉత్పత్తి అవుతుంది, ఉత్పత్తయిన విద్యుత్ వినియోగం, విక్రయాలు, వ్యర్థాల నుండి వచ్చే బూడిద నిర్వహణ, పర్యావరణ అంశాలు, ప్లాంట్ ఏర్పాటుకు పెట్టుబడి తదితర వివరాలను జిందాల్ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ జిందాల్ ప్లాంట్ నిర్వహణలో వ్యర్థాల తరలింపునకు జిఎంసి నోడల్ కార్పొరేషన్‌గా ఉండి, ప్రతిరోజు సుమారు 400 టన్నుల వ్యర్థాలను పంపుతున్నామన్నారు. దీనివల్ల గుంటూరు నగరంలో ఎక్కడా డంపింగ్ యార్డ్‌లు లేకుండా వీలు పడుతుందన్నారు. ఏటుకూరు రోడ్‌లో వెట్, విండ్రో, వర్మీ కంపోస్ట్ యూనిట్స్ ద్వారా ఘన వ్యర్థాలను నిర్దేశిత ఎన్జీటి గైడ్‌లైన్స్ మేరకు నిర్వహణ చేస్తున్నామని తెలిపారు. అనంతరం పంజాబ్ అధికారుల బృందం జిందాల్ ప్లాంట్‌లోని టిప్పింగ్ ఫ్లోర్, గ్రాప్ కంట్రోల్ రూమ్, బాయిలర్స్, ఫ్లూ గ్యాస్ క్లీనింగ్ సిస్టం, సిబ్బంది, డీసిఎస్ కంట్రోల్ రూమ్‌లు, వాటి పనితీరును అడిగి తెలుసుకొని, ప్లాంట్ కెపాసిటి, ప్రస్తుతం వస్తున్న వ్యర్థాలు, పంపుతున్న మునిసిపాలిటీలు, రోజువారీ విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, వ్యర్థాల నిర్వహణ వంటి సమగ్ర వివరాల డాక్యుమెంట్ అందించాలని కోరారు. పర్యటనలో జిఎంసి సిఎంఒహెచ్ డాక్టర్ పి.శాంతికళ, జిందాల్ ప్లాంట్ ఏపీ ప్రెసిడెంట్ ఎంవి చారి బృందం పాల్గొన్నారు.

జిజిహెచ్‌లో అరుదైన ఆపరేషన్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో మరో అరుదైన ఆపరేషన్ జరిగింది. ఈ మేరకు వివరాలను సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్‌వి. రమణ, డాక్టర్ శ్రీకాంత్, బుచ్చిబాబు, శివాజీ, శివశంకర్ బుధవారం వెల్లడించారు. ప్రకాశం జిల్లాకు చెందిన యేసయ్య గుండెనొప్పితో గత నెలలో ఆసుపత్రిలో చేరాడు. సాధారణంగా వయసు పైబడిన వారికి బైపాస్ సర్జరీ చేయాల్సి ఉంటుంది. ఎక్కువ వయసు ఉన్న కారణంగా రోగి కుటుంబ సభ్యులు బైపాస్ సర్జరీ చేయించుకునేందుకు ఆసక్తి చూపలేదు. ఈ విషయంలో గుండె జబ్బుల విభాగం వైద్యులు సుదీర్ఘంగా చర్చించి స్టంట్ వేయాలని నిర్ణయించుకున్నారు. బిఫుర్గేషన్ పద్ధతి ద్వారా రెండు స్టెంట్‌లు వేసి సర్జరీని విజయవంతం చేశారు. దాదాపు రూ.7 లక్షల ఖర్చయ్యే సర్జరీని ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచితంగా చేశామని వైద్యులు తెలిపారు.

చేనేత కార్మికుల భారీ ప్రదర్శన

(మొదటి పేజీ తరువాయి)

కార్మికులకు మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ వారికి రెండేళ్లకోసారి చర్చలు జరిపి మజూరి పెంచుతున్నారని, ఈనెల 19వ తేదీతో రెండేళ్ల కాలపరిమితి ముగుస్తుందని చెప్పారు. ఈ రెండేళ్లలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని, మజూరి చాలక కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జె.వరప్రసాద్ (మణి), వస్త్ర ఉత్పత్తి విక్రయదారుల సంఘం అసోసియేషన్ అధ్యక్షులు కె.రవి మాట్లాడుతూ తమ కమిటీతో చర్చించి త్వరలో చర్చలకు ఆహ్వానిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు డి.రామారావు, బి.గిరి, జె.వెంకటసుబ్బారావు, బి.బాలతేడేరు, కె.వెంకటేశ్వరరావు, డి.ఈశ్వరరావు, వి.దుర్గాప్రసాదు, ఎస్.నరసింహారావు పాల్గొన్నారు.

జోహ్రాన్ మమ్దాని విజయం మార్పునకు నాంది

(మొదటి పేజీ తరువాయి)

వ్యతిరేకంగా ఇస్లాం ఫోబియాను అధిగమించి ప్రజలు ఓటింగ్‌లో పాల్గొన్నారని తెలిపారు. లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ న్యూయార్క్‌లో ఉన్న పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు లాంటి సమస్యలు ఆంధ్రప్రదేశ్‌లోనూ ఉన్నాయని, జోహ్రాన్ మమ్దాని విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలను భాగస్వాములను చేసి ప్రత్యామ్నాయ రాజకీయ విధానాల వైపు కృషి జరగాలని అన్నారు. గెలుపు అనంతరం మమ్దాని ఇచ్చిన ఉపన్యాసంలో భారతీయ మూలాలను మరిచిపోకుండా జవహర్ లాల్‌నెహ్రూ భావాలను ప్రస్తావించడం స్ఫూర్తి దాయకమన్నారు. బిలీనియర్ల కేంద్రంగా ఉన్న న్యూయార్క్‌లో ఓ సామాన్య వ్యక్తి గెలుపొందడం అద్వితీయమన్నారు. విద్యావేత్త ప్రొఫెసర్ డి.ఎ.ఆర్.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మమ్దాని ఎన్నిక ట్రంప్ ఆర్థిక, రాజకీయ, విదేశాంగ విధానాల వ్యతిరేక విజయంగా అభివర్ణిస్తూ భవిష్యత్తులో రాబోవు ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ గెలవలేదనే సంకేతాన్ని కలిగించిందన్నారు. కార్యక్రమంలో విశ్రాంత అడిషనల్ ఎస్పీ కె.వి.చలపతిరావు, జనచైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.ధనుంజయరెడ్డి, రేట్ పేయర్స్ అసోసియేషన్ నాయకులు వి.సదాశివరావు పాల్గొన్నారు.

ఆర్థిక సమస్యలతోనే పిపిపికి వైద్య కళాశాలలు : నరేంద్ర

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : ఆర్థిక సమస్యల వల్లే వైద్య కళాశాలలను పిపిపి పద్ధతిలో నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయించిందని పొన్నూరు ఎమ్మెల్యే డి.నరేంద్ర కుమార్ అన్నారు. టిడిపి జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ మండల, క్లస్టర్, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారంలో ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు నాయకులకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ప్రజల పక్షాన పోరాడినందుకే గత వైసిపి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టినా వాటి గురించి పట్టించుకోకుండా పోరాడామని చెప్పారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై వైసిపి నిరసన ర్యాలీలు

ప్రజాశక్తి - తెనాలి

రాష్ట్రంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ భారీ కుంభకోణమని, ఇది పేద విద్యార్థులకు శాపమని మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసిపి రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు పట్టణంలో బుధవారం భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. వైసిపి కార్యాలయం నుండి గాంధీచౌక్, బోస్ రోడ్డు మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చారు. తెనాలిని అమరావతి స్థాయిలో అభివృద్ధి చేస్తానని మంత్రి మనోహర్ చెబుతున్నా ఇప్పటికీ తెనాలి నుంచి రాజధానికి వెళ్లే రోడ్డు నిర్మించలేకపోయారన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య మరింత జటిలమైందన్నారు. గడచిన 18 నెలల కాలంలో పట్టణంలో 11 హత్యలు జరిగాయని, శాంతిభద్రతలు క్షీణించాయని, పోలీసు వ్యవస్థ దిగజారిందని విమర్శించారు. అక్రమ నిర్మాణాలు పట్టణంలో రోజురోజుకు పెరిగిపోతున్నాయని, మంత్రి, ఎమ్మెల్సీ ఇరువురు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. అభివృద్ధి పనులకు కాంట్రాక్టర్లు ముందుకు వచ్చే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ టి.రాధిక, వైస్ చైర్మన్ ఎ.నాగవేణి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొంతిరెడ్డి వేమారెడ్డి ఆధ్వర్యంలో ప్రదర్శన చేపట్టగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో మాజీ చైర్మన్ చిల్లపల్లి మోహన్‌రావు హాజరయ్యారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఎం.సుధారాణి, ఎ.రాజేష్, ఎన్.వెంకటకృష్ణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడికొండ

నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాల వజ్రబాబు ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఒ కార్యాలయం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేశారు. కార్యాలయ సీనియర్ అసిస్టెంట్‌కు వినతి పత్రం ఇచ్చారు. వైసిపి మండల అధ్యక్షులు వి.పోలారెడ్డి, ఎం.శివారెడ్డి, కల్పన పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పొన్నూరు

వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ చేశారు. ఇటికంపాడు రోడ్డులోని వైసిపి కార్యాలయం వద్ద నుండి జిబిసి రోడ్డు, ఎస్‌పిపి రోడ్డు మీదుగా ఐలాండ్ సెంటర్ వరకు ర్యాలీ సాగింది.

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బలసాని కిరణ్ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద నుండి ప్రదర్శన చేశారు. తహశీల్దార్ కార్యాలయం వైపు వెళు

ండగా బైక్ ర్యాలీని ఎస్ఐ నరహరి అడ్డుకోవడంతో వాగ్వాదం తలెత్తింది. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ దినకర్‌కు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో పరిశీలకులు రసూల్, నియోజకవర్గంలోని వివిధ మండలాల వైసిపి కన్వీనర్‌లు చల్లా హనుమంత్ యాదవ్, ఖాసీంపీరా, మన్నవ వీరనారాయణ, ఎ.శ్రీనివాస్‌రెడ్డి, కె.రవి, వాలంటీర్ విభాగం అధ్యక్షులు వల్లూరి సుధాకర్ పాల్గొన్నారు.

మైనార్టీలకిచ్చిన హామీలను విస్మరించిన కూటమి

ప్రజాశక్తి - దుగ్గిరాల

స్థానిక అంజుమన్ షాదిఖానాలో ఆవాజ్ సమావేశం జిల్లా కార్యదర్శి ఎస్కే బాషా అధ్యక్షతన బుధవారం జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎ చిస్తి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మైనారిటీలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారంగా లౌకిక శక్తులన్నీ ఏకం కావాలని, మతోన్మాదానికి వ్యతిరేకంగా లౌకికవాదంతో పోరాడాలని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మైనారిటీలకు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల అమలులో విఫలమైందని, వీటి కోసం అన్ని ప్రజాసంఘాలతో కలిపి ఉద్యమించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇందులో భాగంగా ఈనెల 16న ఆదివారం గుంటూరు నగరంలో జరిగే ఆవాజ్ 3వ జిల్లా మహాసభలకు జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జె.బాలరాజు, వై.స్టాలిన్, బాష, ఆసిఫ్ సాహెబ్, కరిముల్లా, జి.శ్రీనివాసరావు, వై.బ్రహ్మేశ్వరరావు, ఎన్.యోగేశ్వరరావు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

కొరిటెపాడు బ్రాంచి (03141),
హరి హర మహల్ ఎదురుగా, కొరిటెపాడు, గుంటూరు-522007,
ఫోన్:0863-2251683, 9324988341
Mail:ubin0803146@unionbankofindia.bank

ఈ వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో పాటు చదవబడిన సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేలం అమ్మకపు నోటీసు.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **కొరిటెపాడు బ్రాంచి (03141)** కు తనఖా/ఛార్జ్ చేయబడిన, దిగువ వివరించబడిన స్థిరాస్తులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు. దిగువ స్థిరాస్తులను ఈ-వేలం అమ్మకం **"ఎక్కడ ఏది ఉన్నదో, అది ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి రావలసిన దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఖర్చులు/ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే ఈ-వేలం అమ్మకం ద్వారా **ది.28-11-2025**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది: ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు.

ఈ వేలం తేది మరియు సమయం : 28-11-2025, మ॥ 12.00 గం. నుండి సా॥ 05.00 గం. వరకు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)

ఋణగ్రహీత(లు)/కో ఆబ్లిగెంట్(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు): 1. శ్రీ వెన్నపూస బాపి రెడ్డి, తండ్రి: కోటి రెడ్డి, చిరునామా: డి.నెం: 1-572, కొత్తపాలెం గ్రామం, దర్శి మండలం, ప్రకాశం జిల్లా, ఏపి-523247. **2. శ్రీమతి వెన్నపూస వాసవి,** భర్త: బాపి రెడ్డి, చిరునామా: డి.నెం: 1-572, కొత్తపాలెం గ్రామం, దర్శి మండలం, ప్రకాశం జిల్లా, ఏపి-523247.

బకాయి మొత్తం: ది. 31.10.2025 నాటికి రూ. 61,33,621.90 (అక్షరాలా అరవై ఒక్క లక్షల ముప్పై మూడు వేల ఆరు వందల ఇరవై ఒక్క రూపాయల తొంభై పైసలు మాత్రమే) మరియు అదనపు వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్-ఏ: గుంటూరు జిల్లా, పెద్దకాకాని సబ్ జిల్లా, మంగళగిరి మండలం, కాజా గ్రామపంచాయతీ లిమిట్స్, కాజా గ్రామం, వి.జి.టి.ఎం ఉడా ద్వారా అనుమతి పొందిన ఆర్.ఎల్.పి.నెం.73/2013/జి.ఎన్.టి లో అనుమతి పొందిన లేఅవుట్‌లోని ప్లాట్ నెం.లు. 16 & 17, డి.నెం.139/1ఏలో విస్తీర్ణం 1354 చ.గ.లు లేదా 1132.12 చ.మీ.ల స్థలం హద్దులు (డాక్యుమెంట్ ప్రకారం): **తూర్పు:** ప్లాట్ నెం.15-100'-9", **పడమర:** ప్లాట్ నెం.18-102'-6", **ఉత్తరం:** ప్లాట్ నెం.22 & 23-120'-0", **దక్షిణం:** 30" వెడల్పు రోడ్డు-120'-0".

షెడ్యూల్-బి: శ్రీ సాయి సన్నిధి, మొదటి అంతస్తులో 1354 చ.గ.లలో (షెడ్యూల్-ఏ ఆస్తి) 72.33 చ.గ.లు లేదా 60.47 చ.మీ.ల విస్తీర్ణంలో అవిభక్త, పేర్కొనబడని వాటా స్థలంలో ట్రిపుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ నెం.201 కు **హద్దులు: (డాక్యుమెంట్ ప్రకారం) తూర్పు:** కామన్ కారిడార్, మెట్లు మరియు ఖాళీ స్థలం, **పడమర:** ఖాళీ స్థలం, **ఉత్తరం:** ఖాళీ స్థలం & లిఫ్ట్, **దక్షిణం:** ఖాళీ స్థలం. ఈ నాలుగు హద్దుల్లో 1565 చ.అ.ల విస్తీర్ణం ఫ్లాట్ (అనగా 1252 చ.అ.ల ప్లింత్ ఏరియా మరియు 313 చ.అ.ల కామన్ ఏరియా, స్టిల్ట్ ఏరియాలో పార్కింగ్‌తో సహా) కుడివైపున సాధారణ సౌకర్యాలు మరియు సాధారణ మార్గాలతో పాటు.

రిజర్వు ధర (రూ.) : రూ. 38,40,000/-, ధరావత్తు ధర : రిజర్వు ధర పై 10%, బిడ్ పెంపుదల మొత్తం : రూ. 40,000/-

విక్రయం గురించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి **www.unionbankofindia.co.in / https://baanknet.com** లో అందించిన లింక్‌ను సందర్శించండి.

తేది: 10-11-2025 — **అధీకృత అధికారి**
ప్రదేశము: గుంటూరు — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

భూముల వివరాలు తెలపండి

ప్రజాశక్తి - తుళ్లూరు

తమ అధీనంలోని భూములకు సంబంధించిన పాసుపుస్తకాలు, ఇతర డాక్యుమెంట్ల వివరాలను వెల్లడించాలని తహశీల్దార్ ఎం హరిబాబు రైతులను కోరారు. మండలంలోని హరిశ్చంద్రపురంలో రైతులతో తహశీల్దార్ బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హరిశ్చంద్రపురంలో భూముల రీ సర్వే ప్రక్రియ అర్ధాంతరంగా నిలిచిపోవడానికి కారణాలను ప్రాథమికంగా ఉన్నతాధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు. రైతుల అనుభవంలో ఉన్న కొన్ని భూములు రికార్డులలో దేవాదాయ శాఖకు చెందినవిగా ఉన్నందున రీ సర్వేకు విముఖత వ్యక్తం అవడంతో సర్వే జరగలేదని తెలిపామన్నారు. భూముల సర్వే పూర్తి చెయ్యాల్చి ఉన్నందున రైతులకు నోటీసులు అందజేసిన అనంతరం సమావేశం ఏర్పాటు చేశామన్నారు. భూములకు సంబంధించిన వివరాలు, ఎంత కాలంగా భూములు తమ అనుభవంలో ఉన్నాయి.. పాసుపుస్తకాలు, డాక్యుమెంట్లు, తదితర వివరాలను అందజేయాలని రైతులను తహశీల్దార్ కోరారు. రైతులు ఇచ్చిన వివరాలు, తహశీల్దార్ కార్యాలయంలో ఉన్న రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం పూర్తి సమాచారంతో ఉన్నతాధికారులకు నివేదిస్తామని చెప్పారు.

పరీక్ష కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డిగ్రీ పరీక్షలకు ఆంధ్రప్రదేశ్ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థులకు పరీక్షా కేంద్రంగా స్థానిక విజయపూర్ సౌత్ లోని ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిగ్రీ ఎగ్జామినేషన్స్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్వి కృష్ణారావు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. డిగ్రీ ఫైనల్ ఇయర్ ఐదవ సెమిస్టర్ రాస్తున్న 132 మంది విద్యార్థులు 100శాతం హాజరుతో నిర్వహించిన ప్రిన్సిపల్ సరోజినీ దేవి, తదితరులను అభినందించారు.

దావా సమన్లు
మహారాజశ్రీ గుంటూరు స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ ఫర్ రైల్వేస్ వారి కోర్టులో
ఓ.యస్.నెం.1378/2024

బిట్వీన్:
ఆలపాటి పద్మావతి .... వాది
మరియు
మువ్వల సుబ్రమణ్యం ... ప్రతివాది
టు,
మువ్వల సుబ్రమణ్యం, తండ్రి.ఆంజనేయులు,
నివాసం డోర్ నెం.5-1-32-11,
బ్రాడీపేట,గుంటూరు సిటీ.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు ఎన్ని సార్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈపేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:20-11-2025నకు వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును . లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది:20-11-2025

కె.బ్రహ్మానందం,
చంద్రగిరి బాబు రావు,
వాది తరపు అడ్వకేట్స్,
పట్టాభిపురం, గుంటూరు.

IN THE COURT OF THE II ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION), TENALI
E.P. No. 12/2025 in O.S. NO. 162/2023

Between:
Bank of India, Tenali Branch,
Tenali rep. by its constituted attorney
Holder and Chief Manager
Zonal Office, Vijayawada ...Plaintiff
And
Kodali Mallikharjuna Rao
S/o Bheemeswra Rao
Aged about30 years, Gold smith R/o
D.No. 3-132-1, P.K. Nagar, Jaggadigunita,
Tenali. ... Defendant

NOTICE

పై నెంబరు దావాలో ఇ.పి నెం. 12/2025 ఇన్ ఓ.యస్.నెం. 162/2023 లో మీకు కోర్టు ద్వారాను, రిజిష్టర్డు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు సమన్లు చేయించిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయవలసినదిగా శ్రీ కోర్టు వారు అర్డరు వేస్తూ ది.15-10-2025న వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు అనగా ది17-11-2025న ఉదయం గం. 10.30 నిమిషములకు మీరు స్వయంగా గానీ, మీ తరుపున లాయరు గారి ద్వారా గానీ కోర్టు వారి ఎదుట హాజరై, మీ అక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావా మరియు పైన తెల్పిన పిటీషనులో నీ పరోక్షమున విచారించి. తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా తేది: 17-11-2025

తెనాలి, **గౌరికపూడి బాబూరావు,**
తేది :12-11-2025 వాది తరుపున న్యాయవాది,
తెనాలి. సెల్ నెం. 94407 40044.

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION), TENALI
E.P. No. 14/2025 in O.S. NO. 156/2023

Between:
Bank of India, Chenchupet Branch, fenali
rep. by its constituted attorney
Holder and Chief Manager Zonal Office,
Vijayawada ....Plaintiff
And
Rachabattula Ashoke
S/o. Madhusudhana Rao, Sth Line, PK. Nagar, Jaggadaguntapalem,Tenali
.....Deferidant

NOTICE

పై నెంబరు దావాలో ఐసి నెం 14/2025 ఇన్ ఓ.యస్. నెం. 156/2023 లో మీకు కోర్టు ద్వారాను, రిజిష్టర్డు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు సమన్లు చేయించిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయవలసినదిగా శ్రీ కోర్టు వారు ఆర్డరు వేస్తూ ది. 22-10-2025న వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదారోజు అనగా 24-11-20250 గం॥. 10:30 ని॥కు మీరు స్వయంగా గానీ, మీ తరుపున లాయరు గారి ద్వారా గాన్ కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావా మరియు పైన తెల్పిన పిటీషనులో మీ పరోక్షమున విచారించి, తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా తేదీ : 24-11-2025

తెనాలి,
తేది:12-11-2025 గౌరికపూడి బాబూరావు.
వాది తరుపున న్యాయవాది, తెనాలి.
సెల్ నెం. 94407 40044.

IN THE COURT OF THE HON□BLE FAMILY COURT JUDGE::GUNTUR
F.C.O.P.No.501/2024

Between
Kurapati@ Rebba Lakshmi ...Petitioner
And
Kurapati Chiranjeevi ...Respondent
To
Kurapati Chiranjeevi, S/o. Kurapati Gopi, R/o. D.No.37-3-153-7, Rajeev Gandhi Nagar, 3rd Lane, Guntur, A.P.522002.
Cell:9052573905.

పై నెంబరు కేసులో రెస్పాండెంట్ కి పలుమార్లు నోటీసులు పంపిన తీసుకోకపోవడంతో, వారకీ నోటీసు నిమిత్తం పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయమని ది.14-10-2025 న కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున 24-11-2025 / 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

DHONVAN KRISHNA, B.tech., L.L.B.
ADVOCATE
Opp.Sai Baba Temple,
Laxmi Narasimhapuri Colony,
Vengalayapalem, Guntur-522005, A.P.
Cell:9248483148.

IN THE COURT OF THE II nd ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION), TENALI
O.S. 628/2024

Between:
Annavarapu Rama Krishna Rao
...Plaintiff
Vs
Ponnuru Lakshmi Shakuntala and 4 others .....Defendants
To,
4th Defendant:
Achutha Rama Syamala, W/o Srinivasa Rao, D.no 6-7-26/2, Near Gandhi Chowk Centre, Tenali, Guntur District.

ఈ పై నెంబర్ కేసులో భాకీ వసులు నిమిత్తం మీకు ఈ దావాలో ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకోకుండా కాలయాపన చేస్తున్నందున ఈ పబ్లికేషన్ ద్వారా తెలియపరచటమైనది. మీ హాజరు నిమిత్తం ది. 28-11-2025వ తేదీన శ్రీ కోర్టువారు వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల సదరు దావాలో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా: 28-11-2025 ఇట్లు
చందు వెంకటేశ్వరరావు
వాది తరపు న్యాయవాది, తెనాలి.
సెల్: 94408 52446

IN THE COURT OF THE II ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION), TENALI
O.S. NO. 732/2024

Between:
Bank of India, Tenali Branch,
Tenali rep. by its constituted attorney
Holder and Chief Manager
Zonal Office, Vijayawada ...Plaintiff
And
vinkonda venkata sivarao, S/o Sri Rama Murthy, Aged about 50 years, D.No. 2-22-15, Devineni vari street Near E-seva, Nandula pet, Tenali. ... Defendant

NOTICE

పై నెంబరు దావాలో ఓ.యస్.నెం. 732/2024 లో మీకు కోర్టు ద్వారాను, రిజిష్టర్డు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు సమన్లు చేయించిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేవరు ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయవలసినదిగా శ్రీ కోర్టు వారు అర్డరు వేస్తూ ది.30-10-2025న వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు అనగా ది.01-12-2025న ఉదయం గం. 10.30 నిమిషములకు మీరు స్వయంగా గానీ, మీ తరుపున లాయరు గారి ద్వారా గానీ కోర్టు వారి ఎదుట హాజరై, మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావా మరియు పైన తెల్పిన పిటీషనులో నీ పరోక్షమున విచారించి. తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా తేది: 01-12-2025

తెనాలి, **గౌరికపూడి బాబూరావు,**
తేది :12-11-2025 వాది తరుపున న్యాయవాది,
తెనాలి. సెల్ నెం. 94407 40044.

IN THE COURT OF THE HON□BLE FAMILY COURT JUDGE::GUNTUR
F.C.O.P.No.558/2024

Between
Kurapati@ Rebba Lakshmi ...Petitioner
And
Kurapati Chiranjeevi ...Respondent
To
Kurapati Chiranjeevi, S/o. Kurapati Gopi, R/o. D.No.37-3-153-7, Rajeev Gandhi Nagar, 3rd Lane, Guntur, A.P.522002.
Cell:9052573905.

పై నెంబరు కేసులో రెస్పాండెంట్ కి పలుమార్లు నోటీసులు పంపిన తీసుకోకపోవడంతో, వారకీ నోటీసు నిమిత్తం పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయమని ది.16-10-2025 న కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున 11-12-2025 / 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

DHONVAN KRISHNA, B.tech., L.L.B.
ADVOCATE
Opp.Sai Baba Temple,
Laxmi Narasimhapuri Colony,
Vengalayapalem, Guntur-522005, A.P.
Cell:9248483148.

మహారాజ శ్రీ తెనాలి 2వ అడిషనల్ జూనియార్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. 651/2024

బిట్వీన్:
Nallagarla Siva Koteswara Rao @ Kotaswara Rao , S/o Siva Narayana
Athota Villege ....వాది
ఎదిరి
Thullimilli Gopi ....ప్రతివాది
To,
Thullimilli Gopi S/o Chinthaiah, Age 35 Years R/o Yadavapalem, Athota Villege, Kollipara Mandal, Guntur Dist.

పై నెంబర్ దావాలో మీకు శ్రీ కోర్టు ద్వారాను మరియు పోస్టు ద్వారాను సమన్లు చేయించినను మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తము శ్రీ కోర్టు వారు ఆర్డరు వేస్తూ మీ హాజరు కొరకు ది.24-11-2025 తేదికి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10:30 ని॥లకు మీరు గాని, న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యొదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేని యెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా: 24-11-2025 ఇట్లు
శ్రీ వెలివెల రమేష్ బాబు
వాది తరపు అడ్వకేట్ తెనాలి.
సెల్ నెం.944024186

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION), TENALI
O.S. NO. 240/2024

Between:
Bank of India, Tenali Branch, Tenali rep. by its constituted attorney
Holder and Chief Manager Zonal Office,
Vijayawada ....Plaintiff
And
Shiaik Rafi S/o. Basha, Aged about 43 Years, D.No.8-1-16, Balajipet, Tenali
.....Deferidant

NOTICE

పై నెంబరు దావాలో ఐసి నెం 240/2024 లో మీకు కోర్టు ద్వారాను, రిజిష్టర్డు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు సమన్లు చేయించిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేసడు ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయవలసినదిగా శ్రీ కోర్టు వారు ఆర్డరు వేస్తూ ది. 30-10-2025న వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు అనగా ది. 02-12-2025న ఉదయం గం॥. 10:30 నిమిషములకు మీరు స్వయంగా గానీ, మీ తరుపున లాయరు గారి ద్వారా గానీ కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావా మరియు పైన తెల్పిన పిటీషనులో మీ పరోక్షమున విచారించి, తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా తేదీ : 02-12-2025

తెనాలి,
తేది:12-11-2025 గౌరికపూడి బాబూరావు.
వాది తరుపున న్యాయవాది, తెనాలి.
సెల్ నెం. 94407 40044.

దావాసమన్లు
IN THE COURT OF V ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) :: GUNTUR
O.S.No.1293/2019

Between:
Sapuri Mary. □..Plaintiff
And
Cheparthi Srinivasa Rao. ...Defendant
To,
Cheparthi Srinivasa Rao,S/o.Appa Rao, R/o. D.No: 16-1-6, Kumamri Bazar, Old Guntur, Guntur- 522 001.

పై నెంబరు దావాలో ప్రతివాదైన మీ పై వాది అప్పు తీర్మానం నిమిత్తం మరియు ఇతర పరిహారముల నిమిత్తం దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపినను, తీసుకొనక, కాలయాపన చేయుచున్నందున, శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం పేపర్ ప్రకటన జారీ చేసియున్నారు. కనుక, ది.24-11-2025న ఉదయం 10.30 ని.లకు పై చెప్పిన కోర్టు వారి ఎదుట హాజరై, యీ దావాలో మీకు గల ఆక్షేపణలు తెలియజేయగలరు. లేని యెడల దావా మీ పరోక్షమందు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా తేది : 24-11-2025

వై.ఎస్.పుష్పా,
కడియాల శ్రీరాములు (శ్రీరామ్),
వాది తరుపు న్యాయవాదులు,
క్రిస్టియన్ పేట,మణిహోటల్ రోడ్డు,
పాతగుంటూరు, గుంటూరు,
సెల్ : 9849182333,98485 60442

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు సిటీ, అంకమ్మనగర్ 2వ లైను, డోర్ నెం. 26-36-42 కాపురస్తులు షేక్ హుస్సేన్ బాష గారి భార్య ఆశియాబేగం గారి సూచనలమేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని నాక్లయింటు ది.25-10-2010న విక్రయ దస్తావేజు నెం.7831/2010గా నల్లపాడు యస్.ఆర్.ఓ.ద్వారా క్రయం పొంది రిజిష్టరు చేయించుకొనియున్నారు. దిగువ షెడ్యూలు ఆస్తికి సంబంధించిన దస్తావేజు నెం.842/1982 ది.28-1-1982న గుంటూరు యస్.ఆర్.ఓలో రిజిష్టరు కాబడిన లింకు దస్తావేజు నాక్లయింటు పేరున రిజిష్టరు చేయించుకునే సమయమునకు ముందుగానే పోయినవని దాని తాలూకు నకలు దస్తావేజులు ఇచ్చియున్నారని నాక్లయింటు ఆశియా బేగం గారు తెలియపరచినారు.నా క్లయింటు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని బహిరంగముగా విక్రయించుకొనుటకు సిద్ధపడి యున్నారు. కానీ ప్రస్తుతము నా క్లయింటుకు చెందిన ఆస్తి యొక్క ద.నెం.842/1982 ది.28-1-1982న గుంటూరు యస్.ఆర్.ఓ.లో రిజిష్టరు కాబడిన లింకు దస్తావేజు మొత్తము మరియు నా క్లయింటు పేరున ది.25-10-2010న ద.నెం. 7831/2010గా నల్లపాడు యస్.ఆర్.ఓ.రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజుకు లింకు దస్తావేజునెం.3020/2010 ది.28-4-2010న నల్లపాడు యస్.ఆర్.ఓ.లో రిజిష్టరు కాబడిన దస్తావేజులోని ఐడి ప్రూఫులు అనగా12,13పేజీలు పోయినవని ఎవరికైనా దొరికినయెడల నా క్లయింటు కు గాని నాకు గాని 15రోజులలోగా అందచేయగలరని గడువు తరువాత నా క్లయింటు షెడ్యూలు ఆస్తిని నిష్పేచి ఆస్తిగా బావించి బహిరంగముగా విక్రయించుకొనుదురని తదుపరి వచ్చు ఎట్టి క్లయిములు షెడ్యూలు ఆస్తిని గాని మరియు లింకుదస్తావేజు నెం.842/1982 మొత్తము మరియు దస్తావేజు నెం.3020/2010లోని ఐడి ప్రూఫులు అనగా12, 13 పేజీలు నా క్లయింటును బైండుచేయజాలవు అని తెలియజేయటమైనది.

షెడ్యూలు:గుంటూరు డి॥, నల్లపాడు సబ్, డి॥ యిలాకా గుంటూరు మున్సి పల్ కార్పోరేషన్ ఏరియాలోని ఆనందతీర్థ అగ్రహారం, 4వలైను, 2వ అడ్డరోడ్, బోసుబొమ్మ ఎదురు లొకాలిటీకి చెందిన నల్లపాడు గ్రామం తాలూకు డి.నెం. 111/1రు య.10-55సెంట్లు లిం.100925లు మింజుమలె గుంటూరు సిటీ ప్లానింగ్ వారు 20/63 రులో అప్రూవల్ చేసిన ప్లాను దాఖలా ప్లాట్లలోని చ.గ.840లులో చ.గ.260లు ఖాళీ నివేశస్థలమునకు **హద్దులు.తూర్పు:**గుమ్మడి సాంబశివరావు గారి ఆస్తిహద్దు,అ.73-5లు, **దక్షణం:**అ.50లు వెడల్పుగల మునిసిపల్ రోడ్డుహద్దు, అ.32లు,**పడమర:**చల్లా పెద్ద సుబ్బారాయుడు గారి ఆస్థిహద్దు,అ.73-5లు, **ఉత్తరం:**చల్లా కృష్ణాగారి ఆస్తిహద్దు అ.32లు.

కళ్యం ప్రకాష్ రెడ్డి, అడ్వకేట్, ప్లాట్ నెం.503, కన్నా టవర్స్,
అంకిరెడ్డిపాలెం రోడ్డు, నల్లపాడు, గుంటూరు. సెల్ : 9059812739,
ఆశియా బేగం, సెల్ : 9849437407
గుంటూరు, తేది: 12-11-2025

ఇంటి స్థలం డాక్యుమెంట్ పోయినది

గుంటూరు జిల్లా మేడికొండూరు మండలం పేరేచర్ల గ్రామానికి చెందిన జంధ్రాసుపల్లి నాగేశ్వరరావు తండ్రి శేషారావుకు చెందిన డాక్యుమెంట్ నెంబర్ 6693/2008 పేరేచర్ల గ్రామానికి చెందిన సర్వే నెంబరు 228లో 400 గజాలకు సంబంధించిన డాక్యుమెంట్ పోయినది. ది 12-8-2025న పేరేచర్ల నుండి మేడికొండూరుకు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా మార్గమధ్యన జారి పడిపోయింది దొరికిన వారు క్రింది అడ్రస్‌లో సంప్రదించగలరు.

జంధ్రాసుపల్లి నాగేశ్వరరావు
పేరేచర్ల. సెల్ నెంబర్: 8309513686

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

పెండ్యాల రామారావు S/o బాలయ్య పిడుగురాళ్ల మండలం జానపాడు గ్రామానికి చెందిన నా యొక్క రిజిష్టర్ డాక్యుమెంట్ నెంబర్ 4599/2019 పిడుగురాళ్ల సబ్ రిజిష్టర్ ఆఫీస్ వారిచే రిజిష్టర్ కాబడిన ఒరిజినల్ డాక్యుమెంట్ తీసుకొని 12-11-2025 తేదీన నేను జానపాడు నుండి పిడుగురాళ్ల రిజిష్టర్ ఆఫీస్ వెళ్లి పని చూసుకుని తిరిగి ఇంటి కి ఆటోలో వచ్చి చూడగా పైన తెలపడే నా పత్రాలు మార్గం మధ్యలో జారిపోయినవి కావున మీకు ఎవరికైనా **Document No.4599/ 2019** పత్రాలు దొరికినచో ఈ క్రింది ఫోన్ నెంబర్‌కి **9618554552** కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు.

ఇంటి స్థలం డాక్యుమెంట్ పోయినది

గుంటూరు జిల్లా మేడికొండూరు మండలం పేరేచర్ల గ్రామానికి చెందిన జంధ్రాసు పల్లి నాగేశ్వరరావు. తండ్రి శేషారావుకు చెందిన ఇంటి స్థలము డాక్యుమెంట్ నెంబర్ 9309/2013, పేరేచర్ల గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 228 లో 100 గజాలకు సంబంధించిన స్థలం ఒరిజినల్ డాక్యుమెంట్ తోపాటు, ఇదే డాక్యుమెంట్ కు సంబంధించి, లింక్ డాక్యుమెంట్ నెంబర్ 2720/2000 సర్వే నెంబరు 228 కి సంబంధించిన 100 గజాల విస్తీర్ణానికి సంబంధించిన డాక్యుమెంటు పోయినవి. ది 12. 8.25 న పేరేచర్ల నుండి మేడి కొండూరు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా జారి పడి పోయింది. దొరికిన వారు క్రింది అడ్రస్‌లో సంప్రదించగలరు.

జంధ్రాసుపల్లి నాగేశ్వరరావు,
పేరేచర్ల. సెల్ నెంబర్: 8309513686

దావా సమన్లు
మహారాజశ్రీ సత్తెనపల్లి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఒ.యస్.నెం.267/2013

బిట్వీన్:
చెరుకూరి దుర్గా భవాని వగైరాలు .... వాదులు
మరియు
వుయ్యూరు సాంబయ్య వగైరాలు .....ప్రతివాదులు.
టు,
5వ ప్రతివాది: కరణం వెంకటేశ్వరరావు, తండ్రి. సాంబయ్య, నివాసం. 9వలైను నెహ్రూ నగర్, గుంటూరు.

పై నెంబరు దావాలో వాదులు, ప్రతివాదుల పై విక్రయ దస్తావేజులు రద్దు వగైరాలు కొరకు దాఖలు చేయగా సదరు దావాలో5వ ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు సమన్లు పంపించినను మీకు ముట్టనందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు సమన్లు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.20-11-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో సదరు దావా మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది:20-11-2025

జి.సీతా రామి రెడ్డి,
వాదులు తరపు అడ్వకేట్,
బ్రాడీపేట, గుంటూరు.

సమీక్షలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

సంక్షేమ హాస్టళ్లలో వసతులపై ఎమ్మెల్యే సమీక్ష

ప్రజాశక్తి - గురజాల

నియోజకవర్గంలోని సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆదేశించారు. ఈ అంశంపై నియోజకవర్గ స్థాయి అధికారులతో ఆయన స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో బుధవారం సమీక్షించారు. ప్రజా సమస్యలపై అన్ని శాఖల అధికారులూ దృష్టిపెట్టాలని సూచించారు. సమావేశంలో ఆర్డీవో మురళీకృష్ణ, డిఎల్‌పిఒ నాయక్, నాగార్జునసాగర్ కుడి కాల్వ ప్రాజెక్టు చైర్మన్ పులికూరి కాంతారావు పాల్గొన్నారు.

అద్దెబకాయిలున్న వారితో మాట్లాడుతున్న కమిషనర్

అద్దె బకాయిలు చెల్లించని షాపులు సీజ్

ప్రజాశక్తి - మాచర్ల

పురపాలక సంఘానికి చెందిన షాపుల్లో వ్యాపారాలు నిర్వహించుకునేవారు అద్దె బకాయిలు వెంటనే చెల్లించకుంటే వారి షాపులను సీజ్ చేస్తామని మున్సిపల్ కమిషనర్ వేణుబాబు హెచ్చరించారు. మాయాబజార్, కూరగాయల మార్కెట్, ప్రభుత్వ వైద్యశాల ముందు ఉన్న షాపుల్లో వ్యాపారాల నిర్వహిస్తు అద్దె బకాయలు ఉన్న వ్యాపారస్తులను వెంటనే చెల్లించాలని కమిషనర్ బుధవారం ఆదేశించారు. రూ.50 వేలకు పైగా బకాయి ఉన్న మాయాబజార్‌లోని ఆరు షాపులను సీజ్ చేశారు. కూరగాయల మార్కెట్లో రూ.35 వేల పైబడి బకాయి ఉన్న వ్యాపారస్తులను హెచ్చరించారు. సుమారు రూ.12 లక్షల వరకు బకాయిలున్నట్లు తెలిపారు.

నరసరావుపేట నియోజకవర్గంలో పర్యటించండి

సిఎస్ఆర్ సమ్మిట్‌లో ఎమ్మెల్యే అరవిందబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) సమ్మిట్ - 2వ ఎడిషన్ హైదరాబాదులోని శిల్పకళా వేదికలో బుధవారం నిర్వహించగా రాష్ట్రం నుండి టిడిపి

కూటమి ప్రభుత్వ ప్రతినిధిగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు, ఉద్యోగుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి, పారదర్శకతతో వ్యాపారం చేయాలని అన్నారు. ప్రతి వ్యాపారవేత్త కనీసం 2 శాతం నిధులను సిఎస్ఆర్ రూపంలో ప్రజలకు పంచాలన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో విద్య, వైద్యం, రవాణా, సాగునీటి సరఫరా, మహిళా సాధికారత వంటి అనేక అభివృద్ధి పనులు చేయాల్సి ఉందని, సిఎస్ఆర్ ప్రతినిధులు తమ నియోజకవర్గంలో పర్యటించాలని కోరారు.

పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

- నాణ్యమైన పత్తిని తీసుకురండి : మంత్రి రవికుమార్
- నిబంధనలు సడలించాలని కేంద్రం దృష్టికి తీసుకెళ్తున్నాం : మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ విజయ సునీత

నాదెండ్లలో ప్రారంభిస్తున్న మంత్రి రవికుమార్

ప్రజాశక్తి-నాదెండ్ల

మండలంలోని గణపవరంలో శ్రీ వెంకట క్రిష్ణ ఎంటర్‌ప్రైజెస్ జిన్నింగ్ మిల్లు వద్ద పత్తి కొనుగోలు కేంద్రాన్ని పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ బుధవారం ప్రారంభించారు. పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, చైర్మన్ షేక్ కరిముల్లా, జనసేన నాయకులు తోట రాజారమేష్ తదితర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ నాణ్యమైన పత్తిని తెచ్చుకోవాలని రైతులకు సూచించారు. నల్లబర్లీ పొగాకు ఇంకెక్కడైనా మిగులు ఉంటే దాన్ని కూడా కొనుగోలు చేయిస్తామన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల రైతులు పంటను ఇక్కడ అమ్ముకోవచ్చిన ఎమ్మెల్యే చెప్పారు. పత్తి నాణ్యత, తూకాన్ని పరిశీలించిన కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 11 కేంద్రాలు ఏర్పాటవుతు న్నాయని, రైతులు ముందుగా సిఎం యాప్‌లో నమోదు చేసుకుని కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలని వివరించారు. సిసిఐ నిబంధనల మేరకు పత్తిని ఆరబెట్టుకుని తేవాలని, తేమ 8-12 శాతానికి మించకుండా తెచ్చుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా వ్యవసాయ శాఖాధికారి జగ్గారావు, జిల్లా మార్కెటింగ్ శాఖాధికారి కెవిఎన్ ఉపేంద్ర కుమార్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

రాష్ట్రంలో 30 సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ ఎం.విజయ సునీత తెలిపారు. సత్తెనపల్లి లక్ష్మీ కాటన్ ట్రేడింగ్ కంపెనీలో కొనుగోలు కేంద్రాన్ని ఆమె సందర్శించి రైతులు తెచ్చిన పత్తిలో తేమశాతాన్ని పరిశీలించారు. వివరాలు ఎలా నమోదు చేయాలి, తేమ శాతం ఎలా నమోదు చేయాలనే అంశాలను మార్కెట్ కమిటీ సిబ్బందికి ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో 62 జిన్నింగ్ మిల్లులలో పత్తి కొనుగోలు ప్రారంభించినట్లు చెప్పారు.

సత్తెనపల్లి కేంద్రంలో తేమ శాతాన్ని పరిశీలిస్తున్న మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ విజయ సునీత

రాష్ట్రంలో 4 లక్షల 56 వేల హెక్టార్లలో పత్తి సాగైందని, ఎనిమిది లక్షల మెట్రిక్ టన్నుల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఆరబెట్టుకుని లూజు పత్తినే తేవాలని రైతులకు సూచించారు. క్వింటాళ్ రూ.8110 మద్దతు ధరను కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. 10 మిల్లుల ద్వారా 30 వేల క్వింటాళ్ల పత్తిని ఇప్పటివరకు కొనుగోలు చేశామని, రైతులకు వారం రోజుల్లో డబ్బులు చెల్లిస్తామని తెలిపారు. తుపాను కారణంగా పత్తిలో తేమ శాతం ఎక్కువగా ఉందని, ఇది రైతులకు నష్టమని, తేమ శాతం 12పైన ఉన్నా కొనుగోలు చేసేందుకు నిబంధనలు సడలించాలని వ్యవసాయ శాఖ మంత్రి ద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనలు సడలిస్తే రైతులకు ఉపయోగమన్నారు. అనంతరం నందిగామ రైతుసేవ కేంద్రాన్ని సందర్శించి పత్తి రైతుల వివరాల నమోదు రిజిస్ట్రేషన్ ఏ విధంగా చేస్తున్నారో పరిశీలించారు. పత్తి పొలాలను పరిశీలించి రైతుల నుండి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిడిఎం కె.శ్రీనివాసరావు, డిడి దివాకర్, యార్డు ఉన్నతశ్రేణి కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయండి : కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు అనుమతుల ప్రక్రియ వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశించారు. జల్ జీవన్ మిషన్, స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ, జిల్లా నీటి విడుదల, పారిశుధ్య పనులపై నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో బుధవారం సమీక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికి తాగునీటి కనెక్షన్ ఇప్పించాలన్నారు. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు కోసం వాటర్ డ్రాయల్‌లో భాగంగా 1.865 టిఎంసి నీటిని కేటాయించేలా ఇరిగేషన్, వ్యవసాయ అధికారులు సమన్వయంతో ప్రణాళికలు సిద్ధం చేయాలని, నాగార్జున సాగర్ ప్రాజెక్టులో రాష్ట్రానికి కేటాయించిన132 టీఎంసీలలో అనుమతులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర రహదారులు, అటవీశాఖ, మైనింగ్ అంశాలపై సమీక్షించారు. జెడ్‌పి సిఇఒ జ్యోతిబసు, ఆర్‌డబ్ల్యూఎస్ ఇఇ చంద్రశేఖర్, డిపిఒ నాగేశ్వరరావు నాయక్, డిఇఒ ఎల్.చంద్రకళ, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్, భూగర్భ జల శాఖాధికారి రామ్‌బాలాజీరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం.జగ్గారావు, ఆర్.అండ్.బి ఇఇ గీతారాణి, జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీధర్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారి ముత్తయ్య పాల్గొన్నారు. అనంతరం నరసరావుపేట మండల పరిధిలో మహిళలు తాగునీటి నాణ్యత పరీక్షలపై కలెక్టర్‌కు ప్రజెంటేషన్ ఇచ్చారు.

కేసానపల్లి ఎస్సీ కాలనీలో కుక్కల బెడద

ప్రజాశక్తి-దాచేపల్లి

మండంలోని కేసానపల్లి ఎస్‌సి కాలనీలో వీధి కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తుండటంతో కాలనీ వాసులు భయందోళనకు గురవుతున్నారు. చిన్నారులు పాఠశాలకు వెళ్లే సమయంలో కుక్కల దాడి చేస్తాయేమోనని తల్లిదండ్రులు భయపడుతున్నారు. ఇళ్ల నుండి బయటకు రావాలంటేనే కంగారుగా ఉందని స్థానికులు వాపోతున్నారు. దీనిపై అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు.

గృహ నిర్మాణదారులకు మంజూరు పత్రాలు

ప్రజాశక్తి - వినుకొండ

పేదల సొంతింటి కలను నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. నూజెండ్ల మండలం గుర్రప్ప నాయుడుపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న ఎన్టీఆర్ గృహ ప్రవేశ కార్యక్రమాన్ని ఆయన బుధవారం ప్రారంభించి మాట్లాడారు. వినుకొండ నియోజకవర్గంలో 6273 మంది లబ్ధిదారులకు ఎన్టీఆర్ గృహాలు మంజూరయ్యాయని, గుర్రపు నాయుడుపాలెంలో 15 మందికి పత్రాలు అందించామని చెప్పారు. లబ్ధిదారులు ఇంటి నిర్మాణం చేపట్టాలన్నారు. రానున్న మూడున్నరేళ్లలో రాష్ట్రంలోని పేదలందరికీ ఇళ్లిస్తామని చెప్పారు. వైసిపి పాలనలో 4.73 లక్షల ఇల్లు రద్దుచేశారని, 2.73 లక్షల మంది పేద లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకుంటే బిల్లులు చెల్లించలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఇళ్ల మంజూరుతోపాటు ఇళ్ల స్థలం లేని వారికి గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు చొప్పున ఇస్తుందని, అర్హులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, టిడిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలోని 207 మందికి మంజూరు పత్రాలను స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లతో కలిసి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అందించారు. ఒక కుటుంబంతో కలిసి కొత్తగానిర్మించిన ఇంట్లోకి గృహప్రవేశం చేశారు. ఇంట్లో దీపం వెలిగించి ఆ ఇంటివారిని సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కలెక్టర్ మట్లాడుతూ జనవరి నాటికి నియోజకవర్గంలోని పేదలకు మరో 1148 ఇళ్లు అందిస్తామని చెప్పారు. సొంతస్థలంలో ఇళ్లు నిర్మించుకునే వారికి రూ.2.50 లక్షల వరకు ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఇళ్లు మంజూరైన వారు నిర్మాణం పూర్తి చేస్తేనే మరో దశ కేటాయింపు ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పల్నాడు జిల్లాలో 11,200 ఇళ్ల నిర్మాణం పూర్తవగా చిలకలూరిపేట నియోజకవర్గంలో 1418 పూర్తయినట్టు తెలిపారు. పేదల గృహ సముదాయాల్లో విద్యుత్, తాగునీరు, ఇతర మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీవో మధులత, నాయకులు తోట రాజారమేష్, నెల్లూరి సదాశివరావు, కరీముల్లా, షేక్ రఫాని, పఠాన్ సమద్ ఖాన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏపీ గృహ నిర్మాణ సంస్థ, పిఎంఎవై అర్బన్ 2.0 పథకం ద్వారా మంజూరైన గృహ నిర్మాణాలకు అనుమతి పత్రాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అందజేశారు. 2029 నాటికి అందరికీ ఇళ్లు నిర్మిస్తామని చెప్పారు. నియోజకవర్గంలో అర్హులందరూ సమీపంలో ఉన్న సచివాలయంలో నివేశ స్థలాలు, గృహ నిర్మాణాలకు రుణాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ కొమెర దుర్గారావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజబోయిన మల్లేశ్వరిమధు యాదవ్, యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, హౌసింగ్ డీఈ బాలు నాయక్, ఏఈ సాతులూరి మరియదాసు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పేదల గృహ నిర్మాణాలకు అధిక ప్రాధాన్యత

వింజనంపాడులో గృహ ప్రవేశాలలో పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యే

గృహ నిర్మాణ దారులకు మంజూరు పత్రాలు అందజేస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారీయా, ఎమ్మెల్యే రామాంజనేయులు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు ఉండాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు పేదల గృహ నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా తెలిపారు. బుధవారం ప్రధానమంత్రి ఆవాస్ యోజన, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మించిన 3,00,192 ఇళ్ల గృహప్రవేశాలలో భాగంగా వట్టి చెరుకూరు మండలం వింజనంపాడు గ్రామంలో కొండ్రు శివయ్య, హుస్సేనమ్మ దంపతుల గృహప్రవేశ కార్యక్రమంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, స్థానిక ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు పాల్గొన్నారు. యజమానులతో కలిసి గృహప్రవేశం చేశారు. ప్రభుత్వం తరపున కొండ్రు శివయ్య, హుస్సేనమ్మ దంపతులకు నూతన వస్త్రాలను జిల్లా కలెక్టర్ బహుకరించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన సభలో జిల్లా కలెక్టం మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 విజన్ యాక్షన్ ప్లాన్‌లోని పది సూత్రాల్లో పేదరికం లేని ఆంధ్రప్రదేశ్ సాధన ముఖ్యమైన అంశం అన్నారు. ప్రభుత్వం పీఎంఏవై 1.0 ద్వారా రాష్ట్రంలో ఒకేసారి మూడు లక్షల ఇళ్ల గృహహప్రవేశాలు చేయాలని నిర్ణయించారని, దీనిలో భాగంగా జిల్లాలో 11,000 ఇళ్లు నిర్మించాలని లక్ష్యాన్ని నిర్దేశించగా 97 శాతం పూర్తి చేసి గృహప్రవేశాలు చేస్తున్నామన్నారు. సొంత స్థలాలు లేనివారికి గృహ నిర్మాణ శాఖ, రెవెన్యూ శాఖల సమన్వయంతో స్థలాలు కేటాయించి ఇళ్ల నిర్మాణాలను మంజూరు చేస్తామన్నారు. ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో 2029 నాటికి ప్రతి గ్రామంలోనూ నూరు శాతం పక్కా ఇళ్లు ఉండాలన్న లక్ష్యంతో సిఎం చంద్రబాబు పేదల గృహ నిర్మాణానికి అత్యధిక నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. సొంత స్థలాలు ఉన్న వారందరూ పక్కా ఇల్లు నిర్మించేందుకు ప్రస్తుతం జరుగు తున్న పిఎంఏవై 2.0 సర్వేలో నమోదు కావాలని కోరారు. అలాగే గుంటూరు ఛానల్ అభివృద్ధి విస్తరణ ప్రాజెక్టుకు రైతులు సహకరించాన్నారు. వింజనంపాడు గ్రామంలోని చెరువును సైతం వాటర్ షెడ్ పథకం ద్వారా వెంగళాయపాలెం చెరువు తరహా అభివృద్ధికి చర్యలు తీసుకుంటా మన్నారు. జిల్లా గృహ నిర్మాణ శాఖ పీడీ ప్రసాద్ మాట్లాడారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే పీఎంఏవై 2.0 అర్బన్‌లో ఇళ్ల నిర్మాణాల మంజూరు పత్రా లను లబ్ధిదారులకు అందించారు. గ్రామంలో కొంత మంది గ్రామస్తులు రహదారి సమస్యను జిల్లా కలెక్టర్‌కు తెలపగా సర్వే చేసి సమస్యను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో వి జ్యోతి బసు, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, తహశీల్దార్లు క్షమారాణి, ఎంపీడీవో రమేష్ బాబు, గ్రామ సర్పంచి నార్నే రాజ్యలక్ష్మి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

344వ రోజుకు చేరిన సిమెంట్ కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

తమకు రావాల్సిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న చేస్తున్న దీక్షలు బుధవారం నాటికి 344వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను యూనియన్ నాయకులు కె.స్టీవెన్, కె.ఆదినారాయణ, షేక్ సుభాని, ఎం.ఆశీర్వాదం, డి.నాగేశ్వరావు ప్రారంభించారు. దీక్షల్లో మహిళలు వి.రోజులీనా, వి.లక్ష్మి, డి.రమణమ్మ, ఎం.శారదా, డి.సువర్ణకుమారి కూర్చున్నారు. ఈ కార్యక్రమంలోకార్మికులు వై.సాంబశివరావు, బి.అంకయ్య, తుపాకులనాగేశ్వరావు, వై. పెద్దసుబ్బారావు, జి.వెంకటేశ్వర్లు, షంషుద్దీన్, మహిళలా మండలి కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న ఏవో సుబ్రహ్మణ్యం

సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు

ప్రజాశక్తి - పెదనందిపాడు

పత్తి కనీస మద్దతు ధర క్వింటాలు 8,110 రూపాయలు సిసిఐ ద్వారా కొనుగోలు చేస్తామని మండల వ్యవసాయ అధికారి ఐ.సుబ్రహ్మణ్యం తెలిపారు. బుధవారం మండలంలోని అన్నవర గ్రామంలో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతులందరూ కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతు సేవా కేంద్రాలలో సీఎం యాప్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలియజేశారు. కొనుగోలుకు ప్రత్తిపాడు మండలంలో జిన్నింగ్ కాటన్ మిల్లులు కేటాయించారని చెప్పారు. తేమ 8 నుంచి 12% మధ్యలో ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో విఏఏ నరేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆవాజ్ నాయకులు

సమస్యల పరిష్కారానికి పోరాడాలి

ప్రజాశక్తి - దుగ్గిరాల

మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి లౌకిక శక్తులు ఏకమై పోరాడాలని ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.చిష్టి అన్నారు. బుధవారం స్థానిక అంజుమన్ షాది ఖానాలో జిల్లా కార్యదర్శి ఎస్.కె.బాషా అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.చిష్టి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మైనారిటీలు ఎదుర్కొంటున్న సమస్యలకు లౌకికవాదంతో పోరాడాలన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంటో విఫలమైందన్నారు. దీనికోసం అన్ని ప్రజాసంఘాలను కలుపుకుని పోరాడాలన్నారు. ఈనెల 16వ తేదీన గుంటూరులో జరిగే మూడవ జిల్లా మహాసభలకు జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బాలరాజు, లాయర్ వై.స్టాలిన్, అంజుమన్ కమిటీ సభ్యులు భాష చిలువూరు మసీదు పీష్మా ఆఫీస్ సాహెబ్ ఎస్.కె. కరీముల్లా, సిఐటియు మండల కార్యదర్శి జి.శ్రీనివాసరావు, రైతు సంఘం మండల కార్యదర్శి వై.బ్రహ్మేశ్వరరావు, మండల అధ్యక్షులు ఎన్.యోగేశ్వరరావు పాల్గొన్నారు.

బిపిఎస్ స్కీమ్‌ను వినియోగించుకోవాలి

కమిషనర్ పులి శ్రీనివాసులు

ప్రజాశక్తి - గుంటూరు

అనుమతి లేకుండా, ప్లానుకు భిన్నంగా ఈఏడాది ఆగస్ట్ 31వ తేదీలోపు నిర్మించిన భవనాలను బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ ద్వారా క్రమబద్ధీకరించుకొనే అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం జిఓ ఎంఎస్ నెంబర్ 225 జారీ చేసిందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. కావున అటువంటి భవనాలను క్రమబద్ధీకరించుకొనేందుకు 120 రోజులు అవకాశం కల్పించిందని చెప్పారు. గుంటూరు నగరపాలక సంస్థ లైసెన్స్ పొందిన ఇంజినీర్ల ద్వారా తమ భవనం ప్లాన్, దస్తావేజులు, పన్ను రశీదు, ఈసి, మార్కెట్ వ్యాల్యూ సర్టిఫికెట్, గతంలో ఉన్న భవన ప్లాన్, ప్రస్తుత భవనం ఫోటోలు 2, కొన్ని అండర్ టేకింగ్ లెటర్స్, రూ.10వేల చలానా చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అనుమతి లేని లే అవుట్‌లో నిర్మాణం చేసిన భవనాలు ఎల్‌ఆర్‌ఎస్ పీనల్ చార్జీలు చెల్లించి, ఎల్‌ఆర్‌ఎస్ నిబంధనలకు లోబడి క్రమబద్ధీకరించు కోవచ్చని తెలిపారు.

కౌలు రైతు తక్షణమే ఆదుకోవాలి

మాట్లాడుతున్న పాశం రామారావు

ప్రజాశక్తి - పెదకాకాని

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి పంట రుణాలు ఇవ్వాలని, లేకపోతే ఆందోళన చేస్తామని కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పాశం రామారావు అన్నారు. బుధవారం నంబూరు గ్రామంలో కౌలు రైతుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి సంఘ నాయకులు తాడిబోయిన నరసింహాద్రి అధ్యక్షత వహించారు. రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ రంగం కీలకమైనదని 60 శాతం మంది ప్రజలు దీనిపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. నూటికి 70 శాతం మంది భూమిని కౌలు రైతులే సాగు చేస్తున్నారని యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీచేసి పంట రుణాలు ఇవ్వాలని కోరారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని కౌలు రైతులకు వర్తించేయాలని కోరారు. ఇటీవల తుపానులతో నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని కోరారు. సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, గుంటూరు ఛానల్‌ను పటిష్టపరిచి కాల్వ కట్టలకు మరమ్మతులు చేయాలన్నారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం నాయకులను ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సింహాద్రి, ఉపాధ్యక్షుడిగా తాడిపోయిన వీరబ్రహ్మం, కార్యదర్శిగా నంబూరు ఆనందబాబు, సహాయ కార్యదర్శిగా ఆర్దల శివశంకర్, సిహెచ్ మోజేస్ ఎన్నుకున్నారు. సమావేశంలో నాయకులు ఎం.శ్రీనివాసరావు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డోకిపర్రు, మంగళగిరిపాడు సచివాలయాలను పరిశీలించిన డిపిఓ

సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న డిపిఓ

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని మంగళగిరిపాడు, డోకిపర్రు గ్రామాల సచివాలయాలను జిల్లా పంచాయతీ అధికారి సాయికుమార్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. తొలుత మంగళగిరిపాడు గ్రామపంచాయతీ పరిధిలోని చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాన్ని పరిశీలించారు. చెత్త సేకరణ పై పలు రకాల, సలహాలు సూచనలు చేశారు. అనంతరం డోకిపర్రు సచివాలయంలో పలు రికార్డులను పరిశీలించి సచివాలయాల ద్వారా ప్రజలకు అందించే సేవలను పూర్తిస్థాయిలో నిర్ణీత సమయంలో అమలు చేయాలని పంచాయతీ ఇన్‌చార్జి సెక్రటరీ జిలాని భాషకు పలువురు సచివాలయ అధికారులకు సూచించారు. అనంతరం రక్షిత మంచినీటి పథకాన్ని పరిశీలించారు. ఓహెచ్ఎస్ఆర్‌ను పరిశీలించి సిబ్బంది పనితీరుపై సంతృఅప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సచివాలయ వివిధ విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే లక్ష్యం

ప్రజాశక్తి - మేడికొండూరు

గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్

రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. మండలంలోని మంగళగిరిపాడులో నూతనంగా నిర్మించిన గృహాన్ని తాడికొండ ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు, నూతన ఇళ్ల నిర్మాణాలు చేపట్టడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లిపెద్ది రమేష్ మాజీ జెడ్పిటిసి సభ్యులు పాములపాటి శివన్నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి సాయికుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు అజ్మతుల్లా, అబ్దుల్ తాడికొండ నియోజకవర్గస్థాయి వివిధ శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డాక్టరేట్ పట్టా అందుకుంటున్న వీరరాఘవయ్య

పిఎఎస్ కళాశాల ప్రిన్సిపాల్‌కు డాక్టరేట్

ప్రజాశక్తి - పెదనందిపాడు

స్థానిక పిఎఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వీర రాఘవయ్య డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. కర్నూలు రాయలసీమ విశ్వ విద్యాలయంలో బుధవారం జరిగిన స్నాతకోత్సవంలో వైస్ ఛాన్సలర్ ఆచార్య వి.వెంకట బసవరాజు ఆయన క్వాంటం క్రిప్టోగ్రఫీలో సమర్పించిన పరిశోధనా గ్రంథానికి గాను పిహెచ్‌డి పట్టాను అందజేశారు. అతిథిలుగా రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్‌నజీర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ కె.మధుమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ డాక్టరేట్ పొందిన అభ్యర్థులు అందరు విజన్ 2040 లో భాగస్వాములై భారతదేశ అభివఅద్ధిలో పాలు పంచుకోవాలి అని తెలియచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జి. వీర రాఘవయ్యకు పిఎఎస్ కళాశాల ప్రెసిడెంట్ కాళహస్తి సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ నర్రా బాలకఅష్ణ, ట్రెజరర్ లావు ఆది శేషయ్య, కమిటీ సభ్యులు, అధ్యాపకులు మరియు కుటుంబ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న డిసిహెచ్ఎస్ డాక్టర్ ప్రసూన

ఆసుపత్రిని డిసిహెచ్ఎస్ తనిఖీ

ప్రజాశక్తి - మాచర్ల

జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ ఎం.ప్రసూన బుధవారం స్థానిక మాచర్ల ప్రభుత్వ వైద్యశాలను తనిఖీ చేయడం జరి గింది. అత్యవసర విభాగం, ఓపి, ఐపి విభాగాలు, కాన్పుల వార్డు, జనరల్ వార్డు, రికార్డ్స్, ల్యాబ్, ఆస్పత్రి సిబ్బంది పని తీరు, హాజరు, యాడ్వర్స్ న్యూస్‌ను పరిశీలించారు. యాడ్వర్స్ న్యూస్‌పై తగు సూచనలు ఇచ్చారు. ఆస్పత్రిలో పని చేస్తున్న డాక్టర్స్‌కి, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఆసుపత్రి మెడికల్ సూపరిండెంట్ డాక్టర్

విద్యార్థిని అభినందిస్తున్న స్కూల్ ఉపాధ్యాయులు

రాష్ట్ర స్థాయి పోటీకి విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

మినిస్ట్రీ ఆఫ్ పవర్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నేషనల్ పెయింటింగ్ కాంపిటేషన్ ఆన్‌పవర్ కన్జర్వేషన్2025 కాంపిటీషన్‌లో రాష్ట్రస్థాయిలో పాల్గొనేందుకు 110 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. వారిలో 19 మంది విద్యార్థులు నారాయణ విద్యాసంస్థల నుండి ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ ఉల్లారెడ్డి తెలిపారు. పల్నాడు జిల్లా నుండి ఇద్దరు విద్యార్థులు ఎంపిక కాగా వారిలో ఒకరు ఆరవ తరగతి ఒలంపియాడ్ విద్యార్థిని హాసితశ్రీ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందని తెలియజేశారు. ఇంతటి ఘన విజయా నికి కారకులైన విద్యార్థిని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, కావ్య, ఏజీఎం జానకిరామ్ రెడ్డి, ఆర్అండ్‌డి హెడ్ సింహాద్రి, కోఆర్డినేటర్ భద్రారెడ్డి, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఇంచార్జ్ హెప్సీ పాన్ ఇండియా ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ హెడ్ నాగబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు.

ఉగ్రవాదాన్ని అణచివేయండి

ప్రజాశక్తి - రెంటచింతల

టెర్రరిజం ఏ రూపంలో ఉన్నా ఉక్కుపాదంతో అణచివేయాలని పలువురు కోరారు. బుధవారం మండల కేంద్రమైన రెంటచింతలలోని సాగరమాత జూనియర్ కళాశాలలో ఈనెల 10న ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో బాంబ్ బ్లాస్టులో మృతి చెందిన వారికి కొవ్వత్తులతో నివాళులర్పించారు. ఇది పిరికిపందల చర్యగా వారు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో బ్రదర్ అడ్మిన్ వినయ్ రెడ్డి ,శ్యామ్ విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు జెడ్‌పి విద్యార్థులు

ప్రజాశక్తి - యడ్లపాడు

వినుకొండలోని లయోలా పాఠశాలలె నిర్వహించిన ఉమ్మడి గుంటూరు జిల్లా ఖోఖో యు-14, యు-17 క్రీడా పోటీ లలో ఎడ్లపాడు మండలం సొలస గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని ఎంపిక య్యారు. పాఠశాలలో 9వతరగతి చదువుతున్న సంగనా ఝాన్సీ అండర్-17 జిల్లా జట్టుకు, వై.సుప్రియ అండర్-14 జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. వీరు త్వరలో విజయనగరం, అనకాపల్లిలో నిర్వహించే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో పాల్గొన నున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆవుల మంద వెంకటేశ్వరరావు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను పాఠశాల సిబ్బంది, ఎస్ఎంసి ఛైర్మన్ ఎన్.శ్రీకాంత్, ఎంపిటిసి మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి, గ్రామపెద్దలు మద్దూరు వీరారెడ్డి అభినందించారు.

గ్రామ సచివాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మండలంలోని భట్లూరు గ్రామంలో రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాల యాన్ని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ బుధవారం ప్రారం భించారు. రూ. 36లక్షలతో నూతనంగా నిర్మించబోయే ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేశారు. ప్రతి ఒక్కరికి సొంతిల్లు ఉండాలన్న ఎన్టీఆర్ ఆశయాన్ని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు. సత్తెనపల్లి పట్టణంలోని 31వ వార్డులో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గృహ ప్రవేశాల కార్యక్రమంలో కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

నాణ్యమైన పత్తిని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తనపల్లి అమరావతి మేజర్ కాలువ సమీపంలో ఉన్న శ్రీ లక్ష్మీ కాటన్ ట్రేడింగ్ జిన్నింగ్ మిల్లులో సీసీఐ ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తానని చెప్పారు. యార్డు చైర్మన్ కోమటినేని శోభారాణి రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి కె. శ్రీనివాసరావు కూటమినాయకులు పాల్గొన్నారు.

భట్లూరులో సచివాలయం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నూతన కమిటీతో ప్రమాణం చేయిస్తున్న ఎమ్మెల్యే జూలకంటి

కార్యకర్తల త్యాగాలే పార్టీకి పునాది

కమిటీల ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మాచర్ల

కార్యకర్తల త్యాగాలతో పునాదులు వేసుకున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. బుధవారం మానుకొండ కళ్యాణ మండపంలో నియోజకవర్గ టీడీపీ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జ్, మండల, గ్రామ పార్టీల కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారోత్సవాలు జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే జూలకంటి పార్టీ కోసం నాలుగు దశాబ్దాలుగా కష్టపడి సీనియర్ కార్యకర్తలను వేదిక పై ఘనంగా సన్మానించారు. అనంతరం కమిటీ సభ్యులతో పదవీ బాధ్యత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అనేక విప్లవాత్మక సంస్కరణలు చేసి, మహిళలకు హక్కులు కల్పించిన సంఘసంస్కర్త నందమూరి తారక రామారావు అని గుర్తు చేశారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతున్న కార్యకర్తలు, నాయకులు యొక్క త్యాగాలను పార్టీ ఎప్పుడూ మరవదని, పార్టీ అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సారథ్యంలో అందరికీ సముచిత స్థానం కల్పిస్తుందని స్పష్టం చేశారు. నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోటి సంతకాల పేరుతో జగన్ మోసం

పజాశక్తి - వినుకొండ

సిఐఐ పెట్టుబడుల సదస్సును భగ్నం చేసేందుకు జగన్ కుట్రలు పన్నుతున్నాడని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. బుధవారం చీఫ్ విప్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అబద్ధాలు, అసత్య ప్రచారాలు, కోటి సంతకాల పేరుతో జగన్మోహన్ రెడ్డి ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. మెడికల్ కాలేజీల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.1550 కోట్లు ఖర్చు చేయటమే తప్ప రాష్ట్ర ప్రభుత్వం నిధుల నుంచి రూపాయి కూడా కేటాయించని జగన్ రెడ్డికి నేడు ధర్నాలు, నిరసనలు చేసే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. అభివృద్ధి, సంక్షేమం దిశగా సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుంటే ఓర్చుకోలేని వైసిపి బురద చల్లడమే పనిగా పెట్టుకోవడం అత్యంత హేయమని అన్నారు. కూటమి ప్రభుత్వంపై వైసిపి అసత్య ప్రచారాలు చేస్తే ప్రజలు సహించరని తగిన విధంగా బుద్ధి చెప్తారని హెచ్చరించారు.


తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న వైసిపి నాయకులు

వైసిపి ఆధ్వర్యంలో ర్యాలీలు

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తూ కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు వైద్యాన్ని, వైద్యవిద్యని దూరం చేసేందుకు ప్రయత్నిస్తోందని వైసిపి సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త గజ్జల సుధీర్ భార్గవ్‌రెడ్డి అన్నారు. మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి ఆధ్వర్యంలో బుధవారం ఉద్యమర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కెఎస్ చక్రవర్తికి వినతిపత్రం సమర్పించారు. వైసిపి నేతలు గజ్జల నాగభూ షణరెడ్డి మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దాచేపల్లి

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ మాజీ శాసనసభ్యులు కాసు మహేష్‌రెడ్డి ఆధర్యంలో నారాయణపురంలోని సిపిఐకళ్యాణ మండపంనుంచి అద్దంకి- నార్కెట్‌పల్లి రహదారి మీదుగా దాచేపల్లి నగర పంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం దాచే పల్లి మునిసిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ర్యాలీలో మాజీ ఎమ్మెల్సీ టిజివి కృష్ణారెడ్డి, కె.సాంబయ్య, మాజీ జడ్‌పిటిసీఎం.ప్రకాష్‌రెడ్డి,ఎంపిపిజాన్,సుభానీ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పట్టణంలో చేపట్టిన నిరసన ర్యాలీ పట్టణంలోని వైసిపి కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు కొనసాగింది. డిప్యూటీ తహశీల్దార్ బత్తుల వాణికి వినతిపత్రం అందజేశారు. ర్యాలీలో పల్నాడు జిల్లా వైసిపి అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నరసరావు పేట పార్ల మెంటు పరిశీలకులు పూనూరిగౌతమ్‌రెడ్డి బి.రఘురామి రెడ్డి, పి.శ్రీనివాసరావు, కె.కోటయ్య, బి.సుబ్బారెడ్డి, ఇ.శ్రీని వాస రావు, జలీల్, జి.బ్రహ్మారెడ్డి, అనంతరావమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని శివయ్య స్థూపం సెంటర్ వద్ద వైసిపి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిర్వహించారు. ర్యాలీలో వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మానాయుడు పాల్గొని మాట్లాడారు. ర్యాలీలో పెద్ద ఎత్తున ప్రజలు, యువత, మహిళలు పాల్గొన్నారు.

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తు న్నట్టు గ్రంథాలయ అభివద్ధి కమిటీ అధ్యక్షులు తేళ్ల సుబ్బారావు అన్నారు. బుధవారం గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. తేళ్ల సుబ్బారావు మాట్లాడుతూ రోజూ ఉదయం 10 నుండి 12. గంటల వరకు సభలు సమా వేశాలు, విద్యార్థులకు పలురకాల పోటీలు ఉంటాయన్నారు. ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతి ప్రదానం ఉంటుందన్నారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ కార్యదర్శి డాక్టర్ దార్ల బుజ్జిబాబు, సభ్యులు ధూళిపాళ్ల వెంకట్రావు, షేక్ సిద్ధాంతి కరిముల్లా, చుక్కా డాక్టర్ విన్సెంట్ పాల్, బి.అజయ్ బాబు ఉన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని ఇంచార్జ్ గ్రంథాలయ అధికారి ఎన్.రమేష్ అన్నారు. 14న నెహ్రూ చిత్రపటం అవిష్కరణ, బాలల దినోత్సవం, రాలీ నిర్వహిస్తా మని అన్నారు. 15న పుస్తక ప్రదర్శన, మాదక ద్రవ్యాలపై అవగాహన, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖల చిత్రపటాలు అవిష్కరణ, స్మరించుట, 17న కవి సమ్మేళనాలు, సెమినార్లు, రచయితలు, సందేశాలు, వ్యాస రచన పోటీలలో కృతిమ మేధస్సు వల్ల కలిగే లాభాలు, నష్టాలు, మానవ సంబంధాలు, వృద్ధాశ్రమాలు, 18న చిత్ర లేఖనం, క్విజ్ పోటీలు, డ్రాయింగ్, రహదారి భద్రత డ్రైవ్, 19న మహిళాదినోత్సవం, ముగ్గుల పోటీలు, 20డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థు లకు అవగాహన, వారోత్సవాలు, ముగింపు వేడుకలు, బహుమతులు ప్రదానం ఉంటుందని తెలిపారు.

ప్రజాశక్తి - అమరావతి

అమరావతి గ్రంథాలయ ఉత్సవాలు ఈనెల 14 నుండి 19 వరకు నిర్వహించనున్నట్లు గ్రంథాలయ ఇన్చార్జి ఎం వెంకయ్యమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి ఈనెల 20న విజేతలకు ప్రముఖులతో బహుమతులు అందిస్తామని తెలిపారు.

ఎలుకల ముందు పంపిణీ చేస్తున్న అధికారులు

ఎలుకల నిర్మూలన మందు పంపిణీ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో వరి సాగు విస్తీర్ణం ఆధారంగా బ్రోమోడయోలీన్ అనే ఎలుకల మందును రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయం ద్వారా 100శాతం రాయితీపై పంపిణీ చేస్తామని మండల వ్యవసాయాధికారి బి.సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం సత్తెనపల్లి మండలం కొమెరపూడి గ్రామంలో సామూహిక ఎలుకల నిర్మూలన గురించి రైతులకు అవగాహన కల్పించారు. బ్రోమోడయోలీన్ అనే ఎలుకల మందు విషపు ఎరను రైతుల ద్వారా తయారు చేయించి వరి పండించే రైతులకు పొలం గట్లపై ఎలుక కన్నాల వద్ద పెట్టాలని సూచించారు. పల్నాడు జిల్లా డాట్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. నగేష్ మాట్లాడుతూ సామూహిక ఎలుకల నివారణకు రైతులందరూ బ్రోమోడయోలీన్ అనే ఎలుకల మందు విషపుఎరను తమ పొలంలోని ఎలుక బొరియల్లో ఉంచా లన్నారు.వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

మండల పరిధిలోని కంభంపాడు గ్రామంలో వరి పంటలో సామూహిక ఎలుకల నియంత్రణ నిర్వహించారు. మండల వ్యవసాయాధికారిణి డి.పాపకుమారి మాట్లాడారు. మండలంలోని కంభం పాడు, గన్నవరం, జమ్మలమడక, పసువేముల, తాల్లపల్లి, మాచర్ల అర్బన్ గ్రామాలలో రైతులకు బ్రోమాడైలిన్ విషపు ఎరను అందజేశారు. మాచర్ల వ్యవసాయ విస్తరణాధికారి యం.మార్కండేయులు, రైతు సేవా కేంద్రాల సిబ్బంది కృష్ణారెడ్డి, జగన్, గోపి కృష్ణ, కంభంపాడు గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఎలుకల సామూహిక నివారణ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని దమ్మాలపాడు గ్రామంలో మండల వ్యవసాయాధికారి ఎస్.శ్రీధర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఏఈవో శేషుబాబు దమ్మాలపాడు గ్రామ ఉద్యాన సహాయకులు నరేష్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - రాజుపాలెం

పంట పొలాల్లో ఎలుకలు బెడద నివారణకు ఉచితంగా మందు పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి నరసయ్య తెలిపారు. పంట పొలాల్లో నెలకొన్న ఎలుకల బెడద నివారణకు రైతులకు అవగాహన కల్పించనట్లు తెలిపారు. హార్టికల్చర్ అసిస్టెంట్ గాలిబ్ షా, రైతులు పాల్గొన్నారు.

పోటీలకు ఎంపికైన విద్యార్థులతో పాఠశాల ఛైర్మన్, సిబ్బంది

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు విద్యార్థులు

ప్రజాశక్తి - కారంపూడి

ఎస్ జి ఎఫ్ గేమ్స్ అండర్-14, అండర్-17 బాల, బాలికలకు ఉమ్మడి జిల్లా స్థాయి ఖో-ఖో ఎంపికలు ఈనెల 8 వ తారీకున వినుకొండ లయోలా హైస్కూల్‌లో చేపట్టారు. అండర్-17 బాలుర విభాగంలో 10వ తరగతి విద్యార్థి ఎ.శ్రీను, 8వ తరగతి విద్యార్థి వై.అరుణ్, బాలికల విభాగంలో 9వ తరగతి విద్యార్థిని వై.హర్షిత, అండర్-14 విభాగంలో డి.అఖిల్ 9వ తరగతి, కె.దత్తు 8వ తరగతి, బి.జాన్ జీవన్ 9వ తరగతి ఉమ్మడి గుంటూరు జిల్లా జటుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ.శివశేషరెడ్డి తెలిపారు.అండర్-17 విభాగం వారు ఈనెల 22 నుంచి 24వ తేదీ వరకు డియస్ఏ కాకినాడలో రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీలలో అండర్-14 విభాగం వారు ఈనెల 21 నుంచి 23 తేదీ వరకు జడ్పీహెచ్ఎస్ లంకలపాలెం, అనకాపల్లి జిల్లాలో రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీలలో ఉమ్మడి గుంటూరు జిల్లా తరపున పాల్గొంటారని పాఠశాల పిడి స్వర్ణ రాజు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ బాలనాయక్ అభినందించారు.

శ్మశానానికి దారేదీ..?

నీటితో నిండి పోయిన శ్మశానానికి వెళ్లే దారి

ప్రజాశక్తి -తుళ్లూరు

తుళ్లూరులో దశాబ్దాల క్రితం కేవలం ఎకరం స్థలంలో ఏర్పాటు చేసిన దళిత స్మశాన వాటిక గుంతలమయంగా మారింది. దీంతో నడిచే దారిలేక ఇబ్బందులు పడుతున్నామని దళితులు వాపోతున్నారు. వర్షాలు కురుస్తుండడంతో గుంతల్లో, దారిలో నీరు చేరడంతో శ్మశానంలోకి వెళ్లాలన్నా, మృతదేహాలను పూడ్చాలన్నా ఇబ్బందికరంగా మారిందని తెలిపారు. దశాబ్దాలుగా ఎకరం స్థలం లోనే శవాలను పూడ్చాల్సిన పరిస్థితి దాపురించింది.శవాన్ని పూడ్చిన గోతిలోనే.. మరో శవాన్ని పూడ్చాల్చి వస్తోందని దళితులు చెబుతున్నారు. స్థలం సరిపోక అవస్థలు పడుతుంటే నీటి గుంతలు మరింత సమస్యగా పరిణమించాయని అంటున్నారు. నీటి గుంతలతో పాటు పిచ్చి చెట్లు పెరిగి అపరిశుభ్రత తాండవిస్తోంది.మందుబాబులు స్మశానంలో ఉన్న షెడ్డులో మద్యం సేవిస్తున్నారు. తాగేసిన మద్యం సీసాలు, వాటర్ బాటిళ్లు, బిర్యానీ పొట్లాలు పడేయడంతో అపరిశుభ్ర వాతావరణం నెలకొందని చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి స్మశానంలో మెరకలు తోలించడం, పిచ్చి చెట్లు తొలగించడంతో పాటు మందుబాబుల ఆగడాలను అరికట్టాలని దళితులు కోరుతున్నారు.

పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులు

మైక్రో ఫైలేరియా నిర్ధారణ పరీక్షల పరిశీలన

ప్రజాశక్తి-తాడేపల్లి

జాతీయ కీటక జనిత నియంత్రణ వ్యాధుల్లో భాగంగా మైక్రో ఫైలేరియాను కనుక్కోవడానికి రాత్రిపూట రక్తపరీక్షలు నిర్వహించినట్లు స్థానిక అధికారులు తెలిపారు. అందులో భాగంగా నాలుగేళ్ల నుండి పట్టణంలోని డ్రైవర్స్ కాలనీ, నులకపేట ప్రాంతాల్లో ఫైలేరియాకు కారణమైన మైక్రో ఫైలేరియా పరాన్న జీవిని నైట్ బ్లడ్ స్మెయర్ కలెక్షన్ (రాత్రి సమయంలోనే చేసే రక్త పరీక్ష) ఈ రెండు ప్రాంతాల్లో అధికారులు బుధవారం తెలిపారు. 600 మందికి పైగా పరీక్షలు నిర్వహించారు. బోదకాలు వ్యాప్తింపజేసే క్రిమి యొక్క ఉనికిని కనుక్కుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి సుబ్బరాయన్, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ రాజు నాయక్, గణేష్, పున్నారెడ్డి పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఆపదలో ఉన్న పేదవారికి తమ వంతు సహాయం అందజేసే ఖిద్మత్ టీమ్ సభ్యులు మరోసారి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.యర్రబాలెం బసవతారకనగర్‌కు చెందిన షేక్ మీరావలి ఇటీవల ప్రమాదవశాత్తూ జారిపడటంతో కాలు విరిగింది. వారిది నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చుల నిమిత్తం నగరానికి చెందిన ఖిద్మత్ టీమ్ సభ్యులు బుధవారం ఆయన ఇంటికి వెళ్లి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఖిద్మత్ టీమ్ సభ్యులకు బాధితుని కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖిద్మత్ టీమ్ సభ్యులు షేక్ షఫీ, మూసా, షేక్ ఖాదర్ బాష, షేక్ బషీర్, షేక్ మహబూబ్, షేక్ బాజి (బచ్చే) పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాగరాజకుమారి

రక్తహీనత వల్లే వ్యాధులు

ప్రజాశక్తి - చేబ్రోలు

రక్తహీన వల్లే అన్ని రకాలు వ్యాధులు వస్తున్నాయని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పి.నాగరాజకుమారి తెలిపారు. మహిళలకు రక్తహీనతపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహిం చారు. ఇండియన్ టుబాకో కంపెనీ ఆధ్వర్యంలో 'ఐటిసి బంగారు భవిష్యత్' పేరుతో ఈ కార్యక్రమాన్ని స్థానిక చెరువులోపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిసి సంస్థ ప్రతినిధి బాబు దేవరపల్లి, సూపర్‌వైజర్ నాగరాజుకుమారి, స్వచ్ఛభారత్ మిషన్ మండల కోఆర్డినేటర్ జి.ప్రసాద్ మాట్లాడుతూ మహిళలు రక్తహీనత తగ్గించేందుకు పోషకాహారాన్ని తీసుకోవా లన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

ఊపిరితిత్తుల జబ్బుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి

నిమోనియాపై అవగాహన సదస్సు నిర్వహించిన దృశ్యం

ప్రజాశక్తి - దుగ్గిరాల

ప్రజలు ఊపిరితిత్తుల జబ్బుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక పిహెచ్‌సి వైద్యాధికారి ఇజాస అబ్దుల్ రెహమాన్ సూచించారు. ప్రపంచ నిమోనియా (ఊపిరితిత్తుల వ్యాధి దినోత్సవం) సందర్భంగా బుధవారం ప్రజలకు అవగాహన కల్పించారు. నిమోనియా వ్యాధి అన్ని వయసుల వారికి సంక్రమించినప్పటికీ పిల్లలు వఅద్దులలో ఎక్కువగా ఉంటుందని తెలిపారు. చిన్నపిల్లలలో జ్వరం, ఆహారం తీసుకోవడంలో కష్టం శ్వాస తీసుకోవటంలో కష్టం డొక్కలు ఎగిరేయడం లాంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యుని సంప్రదించాలన్నారు. చంటి పిల్లలకు ఆరు నెలల వరకు తల్లిపాలు 6 నెలల నుండి రెండు సంవత్సరాల వరకు తల్లిపాలతో పాటు ఆహారం రెండు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల వరకు పౌష్టికాహారం ఇస్తూ అవసరమైన టీకాలు సకాలంలో వేయించాలన్నారు. ఈనెల 12వ తేదీ నుండి ఫిబ్రవరి 28వ తేదీ వరకు వైద్య సిబ్బంది పిల్లల మరణాలు నివారణకు ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహిస్తారని పిల్లల ఉన్న అనారోగ్య సమస్యలు తెలిపి తగిన వైద్య సదుపాయాలు పొందాలని తెలిపారు. బ్యాక్టీరియా, వైరస్‌ల వలన సంక్రమిస్తుందన్నారు. దగ్గు అలసట జ్వరం చలి చాతి నొప్పి లాంటి లక్షణాలు ఉంటాయి అన్నారు. ఇటువంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యుని సంప్రదించాలన్నారు. పొగాకు లాంటి వ్యసనాలకు దూరంగా ఉంటూ స్వచ్ఛమైన గాలిని పీల్చాలని సలహానిచ్చారు.

ఏఐ డ్రోన్ టెక్నాలజీపై చలపతిలో అవగాహన సదస్సు

సదస్సులో పాల్గొన్న విద్యార్థులు

ప్రజాశక్తి - తాడికొండ

రోబోటిక్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ గ్రౌండ్ టెక్నాలజీపై అవగాహన సదస్సు మోతడక చలపతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సిఎస్ఇ విభాగం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. సెంటర్ ఫర్ ఇన్నోవేషన్‌పై ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని ఈ సందర్భంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోబోటిక్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టోన్ టెక్నాలజీ వంటి ఆధునిక సాంకేతిక అంశాలపై బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు నిర్వహించినట్లు ప్రిన్సిపల్ కొల్ల నాగ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోబోటిక్స్ విసర్జించినర్ మహాన్ ఆర్కే విద్యార్థులతో తాను చేసిన పరిశోధనలు ప్రాజెక్టులు పరిశ్రమలలో టెక్నాలజీ ఉపయోగం వంటి వివరాలను వివరించారు. విద్యా మరియు సాంకేతికత దేశాభివృద్ధికి మూల స్తంభాలుగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ వి.సుబ్బారావు, డాక్టర్ బలమురళి, డాక్టర్ తులసిరాణి, శంకర్రావు శంకర్రావు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

మస్‌జిద్ నిర్మాణాన్ని అడ్డుకున్న పోలీసులు

ప్రజాశక్తి - తాడికొండ

స్థానిక పోలీస్ స్టేషన్ చిన్న చెరువు కట్టపై మస్‌జిద్ నిర్మాణాన్ని పోలీసులు బుధవారం అడ్డుకున్నారు. తమకు పంచాయతీ తీర్మానం ఉందని, మస్‌జిద్ నిర్మాణానికి ఎందుకు అడ్డు పడుతున్నారని ముస్లిం పెద్దలు ప్రశ్నించారు. 2022 జూన్ 6వ తేదీన చెరువు కట్టపై 10 సెంట్లు స్థలాన్ని మస్‌జిద్‌కు కేటాయిస్తూ పంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసిందని తెలిపారు. అప్పటి నుండి తాత్కాలిక మసీదును ఏర్పాటు చేసుకొని ప్రార్థనలు చేస్తున్నామని తెలిపారు. ఇటీవల ఆ స్థలానికి ఎదురుగా మరో సామాజిక వర్గం వారు దేవాలయ నిర్మాణానికి పనులు మొదలుపెట్టారని, వారికి ఎలాంటి అనుమతులు లేకపోయినా నిర్మాణాలు కొనసాగిస్తున్నారు తెలిపారు. దీంతో ముస్లిం పెద్దలు తాత్కాలిక మసీదును తొలగించి నిర్మాణానికి పనులు మొదలుపెట్టారు. పక్క పక్కనే నిర్మాణాలు జరుగుతుండటంతో రెండు సామాజిక వర్గాల మధ్య వివాదాలు జరిగే అవకాశం ఉండటంతో విషయం తెలుసుకున్న సిఐ వాసు ఇరువర్గాలతో మాట్లాడి రెవెన్యూ అధికారులు చెప్పేంతవరకు పనులు చేయవద్దని సూచించారు. అయినా నిర్మాణ పనులు చేపట్టారు. దీంతో గ్రామంలో ఎటువంటి ఘర్షణలు జరగకుండా అధికారులు కట్టడి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

పసుపు దువ్వ, నిల్వ సరుకు వేలం పాటలు

యార్డులో వేలం పాట నిర్వహిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - దుగ్గిరాల

స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ యార్డులో పసుపు దువ్వ, పది సంవత్సరాల నుండి నిల్వ ఉన్న పసుపు వేలంపాట అధికారులు బుధవారం నిర్వహించారు. 12 మంది వ్యాపారస్తులు పాటలో పాల్గొన్నారు. పసుపు దువ్వ 48 వేల రూపాయలు పలుకగా, నిలువలు మూడు బస్తాలు 11400, ఏడు బస్తాలు 11,800, 78 బస్తాలు క్వింటా 6500 ధర పలికింది. దీంతో యార్డుకు 5 లక్షల 50 వేల రూపాయల ఆదాయం వచ్చిదని ఛైర్మన్ ఉన్నం ఝాన్సీ తెలిపారు. యార్డ్ సెక్రెటరీ జె.వి.సుబ్బారావు ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించారు. యార్డ్ కార్యాలయం మరమ్మతులకు ప్రభుత్వం 13 లక్షల 70 వేల రూపాయలు మంజూరు చేసిందని సెక్రటరీ తెలిపారు. త్వరలో పననులు ప్రారంభిస్తామన్నారు. బుధవారం పసుపు కొమ్ములు కనిష్ట ధర 10800 గరిష్టధళ 13000 సకుటు ధర 12,550 పసుపు దుంపలు కనిష్ట ధర 11200 గరిష్ట ధర 13000 సగటు ధర 11800 పలికింది.

పంట పొలలను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

ప్రభుత్వ పథకాలకు ఈకేవైసీ తప్పనిసరి

ప్రజాశక్తి - దుగ్గిరాల

పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ తదుపరి విడత లబ్ధి పొందటానికి విశిష్ట గుర్తింపు సంఖ్య (ఈ కేవైసీ) తప్పనిసరిగా చేయించుకోవాలని తెనాలి సబ్ డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఆర్.విజయబాబు రైతులను కోరారు. మండలంలోని పెద్ద కొండూరు గ్రామంలో బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతు ఆళ్ళ మోహన్ రెడ్డి సాగు చేస్తున్న ఆర్ జి ఎల్ 734 రకం వరి వంగడాలను పరిశీలించారు. అధిక దిగుబడితో పాటు చీడపీడలను ఈ రకం వంగడాలకు తట్టుకునే శక్తి ఎక్కువగా ఉందని గుర్తించారు. ఇటీవల కురిసిన వర్షాలకు పంట ఎక్కడ పడిపోలేదన్నారు ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి సిహెచ్.ప్రజ్ఞ, సాయి కృష్ణ, ఎంపీఈఓ ప్రియాంక పాల్గొన్నారు.

పిహెచ్‌సిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ఎపిఎన్‌జిజివోల ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - చేబ్రోలు

చేబ్రోలు మండలంలో తెనాలి, చేబ్రోలు మండలాల ఆంధ్రప్రదేశ్ నాన్ గజిటెడ్, గెజిటెడ్ ఆఫీసర్స్ (ఎపిఎన్ జిజివో) ఎన్నికల ప్రచారం బుధవారం నిర్వహించారు. తన ప్యానెల్‌కు మద్దత్తు ఇచ్చి అఖండ మెజారిటీతో గెలిపించాలని అధ్యక్ష అభ్యర్థి కామ్రేడ్, భిక్షాలు చేబ్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల శ్రేయస్సే లక్ష్యంగా పని చేస్తామన్నారు. అందరికి అందుబాటులో ఉంటానని, ఉద్యోగులు ఎదుర్కొం టున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఏ ఉద్యోగి అయిన సమస్యల పరిష్కారం కోసం ఫోన్ చేసిన వెంటనే ప్రత్యక్షంగా తమ కార్యవర్గం మొత్తం పాల్గొంటామని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

ప్రతి పేదవానికి ఇల్లు

శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న వల్లభనేని

ప్రజాశక్తి-తాడేపల్లి

ప్రతి పేదవాడికి ఇళ్ళు నిర్మించి వారికి గూడు కల్పించటమే కూటమి ప్రభుత్వం యొక్క ధ్యేయమని టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు అన్నారు. బుధ వారం బ్రహ్మానందపురంలో నూతనంగా నిర్మించనున్న గృహా లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద ఎవరూ ఉండకూడదన్న ఉద్దేశంతోనే కూటమి ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రత్యేకంగా తాడేపల్లి పట్టణంలో 20 గృహాలకు నిర్మించడానికి, గృహ నిర్మాణ పథకం ద్వారా లోన్లు మంజూరయ్యాయని తెలిపారు. బ్రహ్మానందపురం, ప్రకాష్ నగర్‌లో వాటికి శంకుస్థాపన చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ పరిశీలికులు ముమ్మిడి సత్యనారాయణ, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి దారాదాసు, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి దొంతిరెడ్డి సాంబి రెడ్డి, మాజీ కౌన్సిలర్ కేళి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు కొర్రపాటి రమణ, అక్కల చెన్నయ్య, 7 వార్డు అధ్యక్షులు కుందుర్తి కోటేశ్వరరావు, వార్డు ప్రధాన కార్యదర్శి కంచర్ల ప్రసాద్, 8వ వార్డు అధ్యక్షులు బెజ్జం కూమార్ తదితరులు పాల్గొన్నారు.

నగరంపాలెం రోడ్డులో అనధికారిక పార్కింగ్ నిషేధం

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని ట్రావెలర్స్ బంగ్లా నుండి నగరంపాలెం 3 బొమ్మల సెంటర్ వరకు ప్రధాన రహదారి వెంబడి అనధికారికంగా పార్కింగ్ నిషేధమని, పార్కింగ్ చేసిన వాహనాలను 24 గంటల్లోగా (గురువారం) స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, లేకుంటే ట్రాఫిక్ పోలీసులు, జిఎంసి పట్టణ ప్రణాళిక సిబ్బంది సమన్వయంతో వాటిని జెసిబిలతో తొలగిస్తారని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. బుధవారం కమిషనర్ నగరంపాలెం మెయిన్ రోడ్‌లో పార్క్ చేసిన ట్రావెల్స్ బస్‌లను తొలగింపుని నేరుగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శంకర్‌విలాస్ వంతెనల పనుల దృష్ట్యా నగరంలో ట్రాఫిక్ సమస్య తలెత్తుందని, ప్రధాన రహదారులపై వాహనాలు రోజులతరబడి పార్కింగ్ చేసి సమస్య మరింత జటిలం అవ్వడానికి కారణమవుతున్నారన్నారు. ఇప్పటికే పలుమార్లు టిబి బంగ్లా నుండి నగరంపాలెం 3 బొమ్మల వరకు ఇరువైపులా అనధికారికంగా పార్కింగ్ చేసిన వాహనాలను తొలగించాలని తెలియచేసినా స్పందించడంలేదని, గురువారానికి తొలగించకుంటే సదరు వాహనాలను ట్రాఫిక్ పోలీసులు, జిఎంసి పట్టణ ప్రణాళిక సిబ్బంది జెసిబిల ద్వారా తొలగిస్తారని, అందుకు పూర్తి భాధ్యత సంబందిత వాహన యజమానులే వహించాల్సి ఉంటుందని తెలిపారు. పర్యటనలో సిటి ప్లానర్ రాంబాబు, డిప్యూటీ సిటి ప్లానర్ సూరజ్, ట్రాఫిక్ సిఐ సింగయ్య, డిఈఈ కళ్యాణరావు పాల్గొన్నారు.

ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం కింద పక్కా ఇళ్ల నిర్మాణం కోసం ఎంపికైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి మంజూరు పత్రాలను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ నియోజకవర్గంలో మొత్తం 560 మంది లబ్ధిదారులు ఎంపికైనట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. కేవలం 16 నెలల్లోనే రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్లు పూర్తి చేసి పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి జాప్యం లేకుండా కూటమి ప్రభుత్వం సమయానికి పనులు పూర్తి చేసిందని ఆమె చెప్పారు. సొంత స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకోలేని వారికి ప్రభుత్వం సాయం అందిస్తోందని పేర్కొన్నారు. 2029 నాటికి ప్రతి అర్హుడికి పక్కా ఇల్లు అందించడం మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే మాధవి గారు స్పష్టం చేశారు.

కిట్స్ అధినేత కోయ సుబ్బారావుకు డాక్టరేట్

ప్రజాశక్తి - గుంటూరు

విద్యా రంగంలో విశిష్ట సేవలను గుర్తించి మలేషియా, అమెరికాకు చెందిన మాస్ట్రో గ్లోబల్ యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రధానం చేసిందని, భారత్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డుని 2025 ను ప్రదానం చేశారని కిట్స్ అధినేత కోయ సుబ్బారావు తెలిపారు. బుధవారం గొట్టిపాటి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో వివరాలు వెల్లడించారు. మూడు దశాబ్దాలకు పైగా విద్యా రంగంలో గ్రామీణ ప్రాంత విద్యార్థుల విద్యాభివృద్ధి లక్ష్యంగా సంస్థలను నడుపుతున్నాందుకు డాక్టరేట్ ప్రదానం చేశారన్నారు. కళాశాల సెక్రటరీ కోయ శేఖర్ మాట్లాడుతు కిట్స్ విద్యా సంస్థలు ప్రారంభించిన నాటి నుండి వేలాదిమంది విద్యార్థులకను దేశ విదేశాల్లో ఉన్నత స్థితికి చేరేందుకు కృషిచేసిన దార్శనికులు కోయ సుబ్బారావు అని కొనియాడారు. అత్యవసర సమయాల్లో పలు సామాజిక సంఘ సేవా కార్యక్రమాలు ఆయన చేపట్టారని ప్రిన్సిపాల్ డాక్టర్ పి బాబు కొనియాడారు. ఈ అరుదైన గౌరవం కిట్స్ విద్యా సంస్థల సిబ్బందికి విద్యార్థులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానని కోయ సుబ్బారావు పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ రేట్ పొందిన సుబ్బారావుని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, ఆర్‌విఆర్ కాలేజ్ కరస్పాండెంట్ అండ్ సెక్రెటరీ రాయపాటి గోపాల కృష్ణ , మలినేని పెరిమాలు గ్రూప్ చైర్మన్ మలినేని పెరుమాళ్, జే కే సి షటిల్ ఫ్రెండ్స్, జి ఎస్ ఆర్ స్కూల్ అధినేత జి సాంబశివరావు, మరియు కళాశాల డైరెక్టర డాక్టర్ కే హరిబాబు ,కళాశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు.

ఆర్‌విఆర్ జెసిలో కార్తీక శోభ కార్యక్రమం

ప్రజాశక్తి-గుంటూరు

కార్తీక మాసం సందర్భంగా ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో బుధవారం కళాశాల ఉమెన్స్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో కార్తీక శోభా కార్యక్రమం సందడిగా నిర్వహించారు. విద్యార్థినులు కార్తీక మాసానికి సంబంధించిన సాంప్రదాయ చిహ్నాలు, దీపాల అలంకరణలు, దేవతా చిత్రాలతో రంగోలీలు రూపొందించారు. కార్తీక మాసం భారతీయ సంస్కృతికి ప్రతిబింబమని, ఆధ్యాత్మికత మనసుకు ప్రశాంతతను అందించి, జీవితానికి వెలుగు ప్రసాదిస్తుందని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె. మద్దినేని తెలిపారు. ఇలాంటి పోటీలు విద్యార్థులలో సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందింస్తాయని కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ అన్నారు. పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థినులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్, డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర చేతుల మీదుగా ప్రోత్సాహక నగదు బహుమతులను అంద జేశారు. కార్యక్ర మంలో ఉమెన్స్ వెల్ఫేర్ కమిటి కన్వీనర్ డాక్టర్ కె.రాధా రాణి పాల్గొన్నారు.

ధాన్యం,పత్తి కొనుగోలు సజావుగా జరగాలి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో రైతుల నుండి ధాన్యం, పత్తి కొనుగోలు సజావుగా కొనసాగేలా అధికారులు అన్ని ముందస్తు చర్యలు పటిష్టంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. 2025-26 ఖరీఫ్ సీజన్‌లో రైతు సేవ కేంద్రాల ద్వారా పౌర సరఫరాల సంస్థ ధాన్యం కొనుగోలు, సిసిఐ ద్వారా పత్తి కొనుగోలుపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం సేకరణలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు ప్రక్రియపై రైతులకు స్పష్టంగా అవగాహన కల్పించాలన్నారు. కొనుగోలు ప్రక్రియలో ధాన్యం నాణ్యత ప్రమాణాలపై శ్రద్ధ వహించాలని, తేమ శాతం నిర్దిష్ట ప్రమాణాలలో ఉండేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఆర్ఎస్‌కెల వద్ద నియమించిన సాంకేతిక సహాయకులు ధాన్యం తేమ శాతం జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. తెనాలి, కొల్లిపర మండలాల్లో ఈ నెల 28 నుండి వరి కోతలు ప్రారంభమవుతాయని, ధాన్యం కొనుగోలుకు అవసరమైన గోనే సంచులు ముందస్తుగానే రైతు సేవ కేంద్రాలలో ఏర్పాటు చేయాలని రైస్ మిల్లర్లకు సూచించారు. ధాన్యం కొనుగోలులో మిల్లర్లు తమ పాత్రను సమర్ధంగా నిర్వహించాలని, రైతులకు పూర్తిగా అండగా ఉండాలని స్పష్టం చేశారు. జిపిఎస్ అమర్చిన వాహనాలు మాత్రమే ధాన్యం రవాణాకు ఉపయోగించాలని, ఈ వాహనాల వివరాలను ముందుగా పోర్టల్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలుపై రూపొందించిన ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. ధాన్యంలో పోర్టిఫైడ్ ఫైడ్ రైస్ కలిసిందో లేదో కనుగొనే కిట్‌ను ఆవిష్కరించి పని చేసే విధానాన్ని పరిశీలించారు. పత్తి కొనుగోలుకు సంబంధించి రైతుల నుండి ఎటువంటి ఫిర్యాదులు అందకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో తాడికొండ, ఫిరంగిపురం, ప్రత్తిపాడు, గుంటూరులో పత్తి కొనుగోలు కేంద్రాలు వున్నాయని, ప్రత్తిపాడులోని కొనుగోలు కేంద్రాన్ని ఇప్పటికే ప్రారంభించడం జరిగిందన్నారు. తేమ శాతం 12 కన్న తక్కువ వుంటే కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవచ్చన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఏడీ సత్యనారాయణ చౌదరి, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ కె.తులసి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అయితా నాగేశ్వర రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి కోమలి పద్మ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుపై కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్

న్యూమోనియా రహిత సమాజ స్థాపనే లక్ష్యం

ప్రజాశక్తి-గుంటూరు

న్యూమోనియా వ్యాధి రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. న్యూమోనియా వ్యాధిపై అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ బుధవారం కలెక్టర్ కార్యాలయంలో విడుదల చేశారు. ప్రతీ సంవత్సరం నవంబర్ 12వ తేదిన ప్రపంచ న్యూమోనియా దినోత్సవం నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఊపిరితిత్తులలో అసాధారణ ద్రవం చేరడం వల్ల శ్వాస తీసుకోవడానికి ఇబ్బందిని కల్గించే పరిస్థితిని న్యూమోనియాగా పరిగణించడం జరుగుతుందని చెప్పారు. ఊపితిత్తులలో నెమ్ము చేరడం అని కూడా అంటారని తెలిపారు. నవంబర్12 వతేది నుండి ఫిబ్రవరి 28వ తేదీ వరకు సాన్స్ (న్యూమోనియా లక్షణాలను త్వరగా గుర్తిద్దాం.. పిల్లల బాల్యాన్ని ఊపిరి పీల్చుకోనిద్దాం) కార్యక్రమం నిర్వహించటం జరుగుతుం దన్నారు. ఈసాన్స్ కార్యక్రమంలో ఇంటింటి సర్వేను ఆశా కార్యకర్తలు, ఏ.ఎన్.ఎమ్‌లు, సిహెచ్‌ఓలు నిర్వహిస్తారని చెప్పారు. ఈ ముగ్గురు ఒక బృందంగా ఇంటింటికి వెళ్లి 5 సంవత్సరాలలోపు పిల్లలను గుర్తించి వారికి న్యూమోనియా లక్షణాలు పరీక్షించి, ఒకవేళ ఉంటే పి.హెచ్.సి వైద్యాధికారి కి రెఫెర్ చేస్తారన్నారు. ఆశాకార్యకర్తలు రెఫెర్ కేసులను పి.హెచ్.సి వైద్యులకు చూపించి అవసరమైన చికిత్స అందేలా చూస్తారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కె.విజయలక్ష్మి, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్

డిగ్రీలతోపాటు నైపుణ్యతపై దృష్టి

స్కిల్ అంతరాలను భర్తీచేసేందుకే నైపుణ్య గణన

సిఐఐ, విట్ ఏపీ హయ్యర్ ఎడ్యుకేషన్ కాంక్లేవ్‌లో మంత్రి లోకేష్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

భారతదేశం త్వరలోనే ఐదు ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థకు చేరుకుంటుంది, దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దాలన్నది ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యాన్ని వేగంగా చేరుకోవడానికి ఉన్నత విద్యారంగంలో సంస్కరణలు చేపట్టాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సీఐఐ సదరన్ రీజియన్, విట్ ఏపీ సంయుక్తంగా అమరావతిలో నిర్వహించిన హయ్యర్ ఎడ్యుకేషన్ కాంక్లేవ్ -2025కు మంత్రి లోకేష్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ దేశంలో మానవవనరులు, మేధోసంపద లేకుండా ఆర్థికవద్ధి సాధ్యం కాదు. ఈ మహోన్నత లక్ష్యఛేదనకు ఉన్నతవిద్యా రంగం వ్యూహాత్మక మూలస్థంభం అని అభిప్రాయపడ్డారు. గత 17 నెలలో పెట్టుబడుల సాధనకు జరిగిన కృషి వలర్ల ఇప్పటి వరకు రాష్ట్రానికి 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. త్వరలో జరగబోయే పెట్టుబడుల సదస్సులో మరో 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు రానున్నాయని తెలిపారు. ఆర్థిక సర్వే 2023-24 ప్రకారం మన గ్రాడ్యుయేట్లలో కేవలం 51 శాతం మాత్రమే ఉద్యోగయోగ్యులు. ఇది మేధస్సు లోపం కాదు. మనం బోధించే అంశాలు, మార్కెట్ అవసరాల మధ్య అసమతుల్యత దీనికి ప్రధాన కారణమని ఆయన ఆక్షేపించారు. ఉన్నత విద్యాసంస్థల్లో 3-4 సంవత్సరాల కోర్సులు పూర్తిచేసినా ఉద్యోగావకాశాలు రావడంలేదన్నారు. అమీర్ పేటలో కోచింగ్ సెంటర్లు కేవలం 3-4 నెలల శిక్షణతోనే అవకాశాలు కల్పిస్తున్నాయని గుర్తు చేశారు. ఈ అంతరాన్ని భర్తీచేసేందుకు ఉన్నత విద్యారంగంలో ప్రాథమికంగా మార్పురావాలన్నారు. ప్రతి యూనివర్సిటీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, ఇంక్యుబేషన్ హబ్‌లు, పేటెంట్ సెల్‌లు, స్టార్టప్ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. కనీసం 25 శాతం విశ్వవిద్యాలయ సంస్కరణలు కార్యరూపంలోకి రావాలన్నారు. డిజిటల్ భవిష్యత్ నైపుణ్యాలు పెరగాలన్నారు. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, సెమీ కండక్టర్స్, గ్రీన్ టెక్నాలజీ అండ్ రోబోటిక్స్ కోర్సులు విస్తరించాలని, ప్రపంచస్థాయి యూనివర్సిటీలతో పరస్పర డిగ్రీలు, పరిశోధన భాగస్వామ్యాలు ఏర్పాటు చేయాలి. భారతదేశంలో విద్యను సాఫ్ట్ పవర్ ఎగుమతిగా అభివృద్ధి చేయాలన్నారు. వేగవంతమైన పారిశ్రామికీకరణకు క్లస్టర్ బేస్డ్ విధానాన్ని రూపొందించాలని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. సీఐఐ సదరన్ రీజియన్ చైర్మన్ అశ్విన్ మహాలింగం, విట్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జీవీ సెల్వం, ఫస్ట్ జెన్ ఫౌండర్, సీఈవో ఫిలిప్ ఆస్మస్, ఏపీ ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ కె.రత్నషీలామణి, సిఐఐ ఏపీ వైస్ చైర్మన్ శరణం నరేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అదనంగా 264 పోలింగ్ కేంద్రాలకు ప్రతిపాదనలు

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ద్వారా అదనంగా 264 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో డిఆర్‌ఓ పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్‌పై రాజకీయపార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఓ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 1200 మంది ఓటర్ల కంటే అధికంగా ఉన్న పోలింగ్ కేంద్రాలను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం రేషనలైజేషన్ చేసి అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలను సిద్ధం చేయడం జరిగిందన్నారు. వీటిపై మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి అభిప్రాయాలు తీసుకొని తుది ప్రతిపాదనలను సిద్ధం చేశామన్నారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో 264 అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు, ఒక పోలింగ్ కేంద్రం సమీప పోలింగ్ కేంద్రంలో కలిపివేయడానికి ప్రతిపాదించామన్నారు. దీంతో గతంలో జిల్లాలో ఉన్న 1920 పోలింగ్ కేంద్రాలు 2183కు పెరుగుతాయని వివరించారు. వీటితోపాటు 88 పోలింగ్ కేంద్రాలు ప్రదేశాల మార్పునకు, 13 పోలింగ్ కేంద్రాల పేరు మార్పునకు ప్రతిపాదించామన్నారు. తుది ప్రతిపాదనలను ఆమోదం కోసం రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారికి అందించామన్నారు. సమా వేశంలో ఈఆర్వోలు డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, జిఎంసి అడిషనల్ కమిషనర్ చల్లా ఓటులేసు, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ మల్లేశ్వరి, ఆప్ నాయకులు డాక్టర్ టి.సేవాకుమార్, బిఎస్పీ నాయకులు సిహెచ్.వాసు, బిజెపి నాయకులు సుబ్బారావు, కాంగ్రెస్ నాయకులు సునీల్ కుమార్, టిడిపి నాయకులు కె.శివరామయ్య, జనసేన నాయకులు సిహెచ్.త్రినాద్ తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన

ప్రజాశక్తి - యడ్లపాడు

స్థానిక ఎస్టీ కాలనీలో క్యాన్సర్‌పై నరేంద్ర సువర్ణ కుమారి ఫౌండేషన్ అధ్యక్షురాలు ప్రజలకు అవగాహన కల్పించారు. క్యాన్సర్‌ను నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్త గురించి వివరించారు. మసాలాలు, మద్యం సేవించడం, కొవ్వు పదార్థాలు తినకూడదనీ, క్రమం తప్ప కుండా వ్యాయామం చేయాలని తెలిపారు. 35ఏళ్లు పైబడిన పురుషులు, 50ఏళ్లు దాటిన స్త్రీలు విధిగా ప్రతి సంవత్సరం క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో నరేంద్ర సువర్ణ కుమారి ఫౌండేషన్ అధ్యక్షు రాలు, ఉప అధ్యక్షుడు ఎందేటి ప్రసాదరావు, కరీంబి, పి. రాణి, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

భూసారాన్ని పెంపొందించుకోండి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

సేంద్రీయ పద్ధతిలో భూసారాన్ని పెంపొందించుకోవాలని జిల్లా శిక్షణ కేంద్రం వ్యవసాయాధికారి యం.అరుణ రైతులకు సూచించారు. మండల పరిధిలోని కంభంపాడు గ్రామ రైతు సేవా కేంద్రంలో బుధవారం రైతులకు భూమి ఆరోగ్యం, భూసారం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అరుణ మాట్లాడుతూ సేంద్రీయ పద్ధతిలో భూసా రాన్ని పెంపొందించుకోవాలంటే పచ్చి రొట్ట పైర్లు, పంట అవశేషాలను కాల్చి వెయ్యకుండా కుళ్ళ బెట్టుకోవాలని తెలిపారు. జీవన ఎరువులు వాడితే రసాయన ఎరువుల వాడకం 20 శాతం తగ్గుతుందని తెలిపారు. మాచర్ల మండల వ్యవసాయాధికారి డి.పాపకుమారి ప్రత్తి కొనుగోలుపై రైతులకు అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేశారు. గ్రామ వ్యవసాయ సహాయకులు కృష్ణారెడ్డి, జగన్, గోపి, కష్ణ, కంభంపాడు గ్రామ రైతులు పాల్గొన్నారు.

క్రీడా సంబరాల్లో పాల్గొన్న విద్యార్థులు

ఐగ్రోలో క్రీడా సంబరాలు ప్రారంభం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

క్రీడలు మానసిక పునరుత్తేజానికి, సాంస్కృతిక కార్యక్రమాలు దేశ సంస్కృతి, సంప్రదాయాలు విద్యార్థులకు తెలియజేసేందుకు దోహదం చేస్తాయని ఐగ్రో ఇంటర్ నేషనల్ స్కూల్ చైర్మన్ పల్లపోతుల వెంకట్ అన్నారు. నేషనల్ ఎడ్యుకేషనల్ డే, జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నరసరావుపేటలోని పాఠశాలలో మూడ్రోజులపాటు జరిగే ఐగ్రో స్పోర్ట్స్ డే పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. చైర్మన్ పి.వెంకట్ మాట్లాడుతూ తమ స్కూల్ స్థాపించినప్పటి నుండి విద్యతో పాటు ఆట, పాటలకు ప్రాధాన్యమిస్తున్నామని తెలిపారు. ముఖ్యఅతిథిగా హాజరైన నరసరావుపేట జెఎన్‌టియు కళాశాల ప్రొఫెసర్ జిపి.రాజు మాట్లాడుతూ వెనుకబడిన పల్నాడు జిల్లాలో అంతర్జాతీయ ప్రమాణాలతో, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఐగ్రో ఇంటర్ నేషనల్ స్కూల్ స్థాపించి ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమన్నారు. విద్యార్థి దశలోనే లక్ష్యం నిర్దేశించుకుని లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు. ప్రిన్సిపల్ దీవి శేషసాయి, వైస్ ప్రిన్సిపాల్ ఎండ్లూరి చంద్రబాబు, అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది విశ్వనాథ్, సాయిబాబా, సాయి, డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియం డెవలప్మెంట్ సొసైటీ అడ్వైజర్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మాజీ ఇన్‌ఛార్జి సభ్యులు ఎస్.కె. జిలాని మాలిక్, అధ్యాపకులు, సిబ్బంది,

ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

మానవవనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా తాడేపల్లి పట్టణం, తాడేపల్లి రూరల్ మండలంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 30మంది మహిళలకు బుధవారం ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ చేశారు. 73వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన మహిళలకు నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో తెలుగు మహిళా నాయకురాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకి దేవి రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మీ, రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలకు భూమి పూజ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరిలో పట్టణంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద నిర్మించనున్న ఇంటికి కూటమి నాయకులు బుధవారం భూమి పూజ చేశారు. మంగళగిరి 10వ వార్డుకు చెందిన దేవరకొండ రమణకు ఇంటికి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద రూ. 2.50 లక్షలు నిధులు మంజూరు కాగా కూటమి నాయకులు భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సొంతిళ్లు ఉండాలనే ఎన్టీఆర్ ఆశయాన్ని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని పేర్కొన్నారు. ఇంటి నిర్మాణానికి మొత్తం రూ.2.50 లక్షల యూనిట్ విలువలో కేంద్రం రూ.1.50 లక్షలు, రాష్ట్రం రూ.లక్ష అందిస్తుందని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టి వల్ల కేవలం 16 నెలల్లోనే 3 లక్షల ఇళ్లు పూర్తి చేసి పేదలకు తాళాలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీ ఎంఎస్ఐడీసీ చైర్మమ్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్ల మెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, ఎంటీఎంసీ జనసేన అధ్యక్షుడు మునగపాటి మారుతీరావు, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, పట్టణ తెలుగుయువత అధ్యక్షులు వంగర హనుమాన్, వార్డుఅధ్యక్షులు గంజి మల్లేశ్వరరావు, లావణ్య, బిట్రా మాధురి, బిట్రా నాగరాజు, వీణ, జి. లావణ్య పాల్గొన్నారు.

భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే పంచుమర్తి అనురాధ

టిడిపి సంస్థాగత కమిటీల ప్రమాణ స్వీకారాలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

పదవీ అలంకరణలు స్వార్థ ప్రయోజనాలకు కాదని సమాజహితానికి, ప్రజాసేవకు మాత్రమేనని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. గత ఐదేళ్ల పాలనలో నిర్వీర్యంచేసిన ప్రజాభివృద్ధి, సంక్షేమాన్ని తిరిగి పునరుద్ధరించేలా ప్రతి కార్యకర్త పాటుపడాలని యువతకు సందేశమిచ్చారు. స్థానిక కొత్తపేట ఎన్వీఆర్ కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సంస్థాగత కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవం కార్యక్రమంలో ఆలపాటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత గ్రామ, వార్డు, కమిటీలు, క్లస్టర్లు, యూనిట్, బూత్ ఇన్చార్జిలు, తెనాలి పట్టణ, మండల, కొల్లిపర మండల, పార్టీ కమిటీలు, మండల అలాగే నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఎంపికైన నాయకులతో ప్రమాణ స్వీకారం చేయించారు. పార్టీ ఆవిర్భావం నుంచి టిడిపి సిద్ధాంతాలకు కట్టుబడి ప్రతి కార్యకర్త పనిచేస్తున్నారని అటువంటి కార్యకర్తలకు ప్రభుత్వ కార్యాలయాల్లో పనుల్లో చుక్క ఎదురౌతుందని వక్తలు విమర్శలు వర్షం గుప్పించారు. అనంతరం ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో సంక్షేమం కొనసాగాలన్న అభివృద్ధి సాధ్యపడాలన్న ఒక్క టిడిపి పార్టీకే సాధ్యమవుతుందని అన్నారు టిడిపి కార్యకర్తలపై అన్యాయపు కేసులు బనాయిస్తే ప్రశ్నించాలన్నారు. పోరాడితే పోయేది బానిస సంకెళ్ళే అన్న చందంగా ప్రతి కార్యకర్త శ్రమించి పోరాడాలన్నారు సూచించారు. కూటమి గెలుపుకు ప్రధాన కారకులైన పవన్ కళ్యాణ్ పై భంగం కలిగించే వ్యాఖ్యలు చేయకూడదని కార్యకర్తలకు హితవుపిలికారు. ప్రజా సమస్యలను సోషల్ మీడియా ద్వారా తెలియపరిచేలా కొత్త విధానానికి నాంది పలకాలని ఐ టిడిపి కార్యకర్తలను కోరారు. ప్రజల సమస్యలను హాస్యపూరితంగా చిత్రీకరించి రీల్స్ రూపంలో చూపించగలగాలన్నారు. ఇచ్చిన పదవులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని, ప్రజా అవసరాలకు అందుబాటులో ఉండాలన్నారు. తెనాలి పట్టణ పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలుగా మహమ్మద్ ఖుద్దూస్,వసంతం అశోక వర్ధన, కొల్లిపర మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలుగా భీమవరపు చిన్న కోటిరెడ్డి, సాల్మన్ ఎంపికయ్యారు. తెనాలి మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలుగా నాగేశ్వరరావు, భరత్, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కోగంటి రోహిత్, వులసి పూర్ణచంద్ర, ఐటిడిపి అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి కనికరం యోగేష్, వేమూరి పవన్ కుమార్, తెలుగుమహిళా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలుగా నిమ్మకాయల రమ్య, గుమ్మడి భావన, టి.ఎన్.టి.యు.సి అధ్యక్షులుగా తాడిబోయిన హరిప్రసాద్, మైనారిటీ అధ్యక్షులు గా షేక్ మొహిద్దీన్, ఎస్.సి సెల్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శిలుగా బండికల్ల ప్రసాద్, అద్దేపల్లి రమేష్ తదితర కమిటీలు ఎంపికయ్యారు.

విద్యార్థికి ఆర్థిక సాయం

ప్రజాశ క్తి - తాడేపల్లి

చదువు నిమిత్తం ఓ విద్యార్థికి రామ్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం అందజేసింది.తాడేపల్లి పట్టణానికి చెందిన మందాసు శశిధర్ చదువుకు సంబంధించి ఆర్థిక అవసరాల నిమిత్తం ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని తెలుసుకున్న రామ్‌ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, రామ్ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ పలగాని శ్రీనివాసరావు బుధవారం ఆ విద్యార్థికి రూ.10 వేలు,మరో దాత పలగాని శివాజీ రూ.10 వేలు చెక్కు రూపంలో అందజేశారు. విద్యార్థి తల్లి పద్మజ డాక్టర్ పలగాని శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పుర పెద్దలు కంచర్ల కాశయ్య, లచ్చి తులసి దాస్ పాల్గొన్నారు.

విద్యార్థినికి చెక్కును అందజేస్తున్న డాక్టర్ శ్రీనివాసరావు

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

ప్రజాశక్తి-ఈపూరు

ప్రకృతి వ్యవసాయం రైతులకు లాభదాయకమని ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ జి వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని ఈపూరు గ్రామంలో రైతులు దార ప్రకాషరావు, మేడికొండ భాస్కరరావు ప్రకృతి వ్యవసాయం కింద సాగు చేసిన వరి, మిరప పంటను అధికారులు బుధవారం పరిశీలించారు. ముందుగా ట్రైనింగ్ ఇంటర్నల్ రిసోర్స్ పర్సన్స్ కి ఐదురోజుల శిక్షణలో భాగంగా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. వెంకటేశ్వర మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానంలో రైతులకు పెట్టుబడి తగ్గుతుందన్నారు. జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.అమలకుమారి మాట్లాడుతూ వరి మొక్క నీటిలోనే కాకుండా మెట్ట వాతావరణంలోనూ పెరుగుతుందన్నారు. **ప్రజాశక్తి-పల్నాడు జిల్లా**

మొక్కలకు పోషకాలు అందించేందుకు రసాయనిక ఎరువులపై ఆధారపడితే పెట్టుబడి ఖర్చు పెరిగి భూసారం తగ్గిపోతుందని ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.వెంకటేశ్వరరావు అన్నారు. నరసరావుపేట మండలంలోని అల్లూరివారి పాలెం గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ వారి సౌజన్యంతో నిర్వహించిన రైతు శిక్షణ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి, సేంద్రియ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు వినియోగించడం ద్వారా భూమిలో కర్బన శాతం పెరిగి భూసారం మెరుగుపడు తుందన్నారు. ఏరువాక కేంద్రం నరసరావు పేట ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పి.వి సత్యగోపాల్ మాట్లాడుతూ వరి, మొక్కజొన్న పంటలలో ఆచరించవలసిన మేలైన యాజమాన్య పద్ధతులను వివరించారు. మండల వ్యవసాయాధికారి ఐ.శాంతి, టిడిపి నాయకులు ఎన్.గిరి ధర్, యు.రాఘవరావు, కె.వెంకటేశ్వర్లు, ఏఈఓ కె.బ్రహ్మయ్య, జి.వెంకటేశ్వర్లు, సామంత్‌రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

పోస్టరును ఆవిష్కరిస్తున్న గ్రంథాలయాధికారులు

గ్రంథాలయ వారోత్సవాల పోస్టరు ఆవిష్కరణ

ప్రజాశక్తి - కొల్లిపర

58వ గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల14వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరుగుతాయని వల్లభాపురం శాఖా గ్రంథాలయం గ్రంథాలయాధికారి సాంబశివ నాయక్ తెలిపారు బుధవారం కొల్లిపర మండలం తూములూరు శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్లు ఆవిష్కరించారు సాంబశివ నాయక్ మాట్లాడుతూ 14వ తేదీ బాలల దినోత్సవం జరుపుతామని 15వ తేదీ విద్యార్థులకు పుస్తక ప్రదర్శన, పుస్తక పఠనం ప్రాముఖ్యత, 16వ తేదీ గ్రంథా లయ ఉద్యమంలో పాల్గొన్న వారిని స్మరించుట 17వ తేదీ కవి సమ్మేళనం సెమినార్లు, 18వ తేదీ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖనం వ్యాసరచన వక్తృత్వ క్విజ్, క్రీడా పోటీలు, 19వ తేదీన మహిళలకు రంగవల్లులు, అల్లికల పోటీలు, 20వ తేదీన డిజిటల్ గ్రంథాలయాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించుట, ముగింపు వేడుకలు ఉంటాయని ఆయన తెలిపారు మున్నంగి, తోములూరు గ్రంథాలయాధికారులు జ్యోతి, సత్యమ్మ పాల్గొన్నారు.

ఎస్‌ఏ-1 పరీక్ష పత్రాన్ని పరిశీలిస్తున్న డీఈఓ రేణుక

సికె హైస్కూల్‌ను డీఈఓ సందర్శన

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి పట్టణంలోనిసికె కాలేజీ, హైస్కూల్‌ను బుధవారం గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి సీవీ రేణుక సందర్శించారు. ఎస్ ఏ-1 పరీక్షలను తనిఖీ చేశారు. పాఠ శాల ప్రాంగణం శుభ్రంగా ఉండటంపై అభినందించారు. పదవ తంగతి విద్యార్థులతో మాట్లాడారు. పదవ తరగతి పరీక్షల్లో పాటించాల్సిన నియమాలను, ఉత్తీర్ణతకు కావలసిన చిట్కాలను తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో పదవ తరగతి పరీక్షల్లో 100శాతం సాధించేందుకు సలహాలు సూచనలను తెలియజేశారు. పాఠశాల యాజమాన్యం అధ్యక్షులు చింత క్రింది కనకయ్య, కరస్పాండెంట్ గంజి చిరంజీవి డీఈఓను కలిశారు. కళాశాల ప్రిన్సిపల్ ఏ రత్నబాబు, హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు ఏవీఎస్ వరలక్ష్మి పాల్గొన్నారు.

నిందితునికి జైలు, జరిమానా

ప్రజాశక్తి - తెనాలి

రాత్రివేళ ఇంట్లోకి ప్రవేశించి మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తిం చిన కేసులో నిందితునికి జైలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి బుధవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు బాపట్ల జిల్లా కొల్లూరు మండలం తాడిగిరిపాడుకు చెందిన తుల్లిమిల్లి క్రీస్తురాజు 2022 ఏప్రిల్ 28 రాత్రి తన ఇంటి సమీపంలోని మరో ఇంట్లోకి ప్రవేశించి మహిళతో అసభ్యంగా ప్రవర్తించాడు. కుటుంబసభ్యులు కేకలు వేయడంతో పారిపోయాడు. మహిళ పోలీసులను ఆశ్రయించగా అప్పటి కొల్లూరు ఏఎస్ఐ కె. బాబురావు కేసు నమోదు చేశారు. ఎస్ఐ జె. శామ్యూల్ రాజీవ్‌కుమార్ చార్జిషీట్ దాఖలు చేశారు. కేసు బుధవారం విచారణకు రావడంతో సాక్ష్యాధారాలను పరిశీలించిన ప్రిన్సిపల్ సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) ఆకా పవన్ కుమార్ నిందితుడికి నెల రోజుల జైలు శిక్ష, రూ. వెయ్యి జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరఫున సీనియర్ ఎపిపి పరిశపోగు సునీల్‌కుమార్ వాదించారు.